DATE: 16-08-2022 RNI NO : TELTEL/2021/81092

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 118

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

మంగళవారం 16 ఆగస్టు, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



భారత్ బయోటెక్ చుక్కల మందు టీకా ప్రయోగ పరీక్షలు విజయవంతంపై ప్రకటన 5లో



కర్నాటకలో ఘోరరోడ్డు ప్రమాదం ఐదుగురు హైదరాబాదీల దుర్మరణం 5లో



## అవినీతి, వారసత్వ రాజకీయాలపై
# పోరాడుదాం

## అర్హులు, ప్రతిభావంతులకే అవకాశాలు దక్కాలి
## నారీ శక్తిని గుర్తించి వారికి గౌరవం ఇవ్వాలి
## ఏది చేసినా ఇండియా ఫస్ట్ అన్న సంకల్పం రావాలి

- ఐదు తీర్మానాలతో ముందుకు సాగుదాం
- నవ సంకల్పంతో ముందుకు కదలాలి
- అభివృద్ధి చెందిన భారత్‌గా వచ్చే 25ఏళ్ల నాటికి శతాబ్ది ఉత్సవాలు
- ప్రతి ఒక్కరూ కలసి ముందడుగు వేస్తేనే సమరయోధుల కల సాకారం
- ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ ఉద్వేగపూరిత ప్రసంగం
- ప్రభుత్వ విజయాలు, సంకల్పాలపై సుదీర్ఘ ప్రసంగం
- తొమ్మిదోసారి జెండా ఎగురేసిన ప్రధాని మోడీ
- రాజ్‌ఘాట్‌లో తొలుత మహాత్ముడికి నివాళి
- సైనికుల నుంచి గౌరవ వందనం స్వీకరణ
- ఎర్రకోట చుట్టూ భారీ భద్రతా ఏర్పాట్లు

న్యూఢిల్లీ,ఆగస్టు15 : దేశం ముందు ప్రధానంగా రెండు సవాళ్లు ఉన్నాయని, వాటిపై మనమంతా పోరాటంచేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దేశంలోని ప్రతిభావంతులు, అర్హులకే అవకాశాలు దక్కాలని చెప్పారు. మహిళలను అందరూ గౌరవించాలని స్పష్టం చేశారు.అవినీతి, బంధుప్రీతి దేశం ముందున్న రెండు అతిపెద్ద సవాళ్లు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఈ రెండిటిపై ప్రజలంతా పోరాడాలని స్పష్టం చేశారు. 76వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రసంగించిన మోదీ.. బంధుప్రీతి దేశానికి అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. నవ సంకల్పంతో, సరికొత్త దారిలో ప్రయాణించే సమయం ఆసన్నమైందన్న మోదీ ..ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశ స్వాతంత్య్ర సమరయోధుల కలలను సాధ్యమైనంత త్వరగా మిగతా 2లో..

## సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్న
# కేంద్ర ప్రభుత్వం

## అభివృద్ధికి ఆటంకపరిచే విచ్ఛిన్నకర శక్తులు తయారయ్యాయి

- రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా నిర్ణయాలు
- రాష్ట్రాల పన్నుల వాటా చెల్లింపులో కోతలు
- జోడుగుర్రాల ప్రగతిని అడ్డుకుంటున్న కేంద్రం
- పసిపిల్లలు తాగే పాల నుంచి శ్మశానాల వరకు పన్నులు
- పేదుల, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచేలా భారం
- కేంద్రం తీరుపై గోల్కొండకోట నుంచి దుయ్యబట్టిన కేసీఆర్



హైదరాబాద్,ఆగస్టు15: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై సీఎం కేసీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రాలను ఆర్థికంగా బలహీనపరిచే కుట్రలకు కేంద్రం తెరలేపిందని మండిపడ్డారు. సమాఖ్యస్ఫూర్తి అని పేర్కొన్న రాజ్యాంగం తొలి అధికరణాన్నే అపహాస్యం పాలుచేస్తున్నదని ధ్వజమెత్తారు. ఉమ్మడి జాబితాలోని అంశాల్లో రాష్ట్రాలను సంప్రదించకుండానే నిర్ణయాలు తీసుకొని రాష్ట్రాల నెత్తిన రుద్దుతున్నదని విమర్శించారు. గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం సీఎం కేసీఆర్ ప్రసంగిస్తూ కేంద్రం తీరుపై మండిపడ్డారు. కేంద్ర రాష్ట్రాలు జోడు గుర్రాల మాదిరిగా ప్రగతిరథాన్ని నడిపిం చాలని రాజ్యాంగవేత్తలు కోరుకున్నారని కేసీఆర్ తెలిపారు. అందుకే సమాఖ్య స్వరూపాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. ఢిల్లీ గద్దె మీద కూర్చొన్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం సమాఖ్య విలువలకు తూట్లు పొడుస్తున్నది. కూచున్న కొమ్మను నరుక్కున్న చందంగా రాష్ట్రాలను ఆర్థికంగా బలహీనపరిచే కుట్రలకు కేంద్రం పాల్పడుతున్నదని ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. కేంద్రం పన్నుల రూపంలో వసూలు చేసే ఆదాయం మొత్తంలోంచి న్యాయబద్ధంగా 41శాతం వాటా రాష్ట్రాలకు చెల్లించాల్సిఉందని కేసీఆర్ పేర్కొన్నారు. కేంద్రం ఈ వాటాను కుదించాలనే దురుద్దేశంతో పన్నుల రూపంలో కాకుండా మిగతా 2లో..

## దేశ నిర్మాణంలో బలమైన..
# ఆర్థికశక్తిగా తెలంగాణ

- అన్నిరంగాల్లో తెలంగాణ పురోగమనం
- దేశంలోనే అద్భుత విజయంగా 24గంటల విద్యుత్
- అత్యధిక ధాన్యం ఉత్పత్తితో దేశానికి అన్నపూర్ణగా మారింది
- 11.6 శాతం రికార్డు స్థాయి వ్యవసాయ వృద్ధిరేటు
- మిషన్ భగీరథతలో వందశాతం గ్రామాలకు తాగునీటి సౌకర్యం
- గోల్కొండ కోటపై జెండా ఎగురేసిన సీఎం కేసీఆర్
- తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంపై సాధించిన విజయాల వివరణ
- దళితజాతి సమగ్ర అభ్యున్నతే ధ్యేయం
- దళితబంధుతో ఆర్థిక స్వావలంబన
- వారిని ఆదుకునే లక్ష్యంతో విప్లవాత్మక నిర్ణయం
- గోల్కొండకోట నుంచి సీఎం కేసీఆర్ ప్రసంగంలో వెల్లడి

హైదరాబాద్,ఆగస్టు15: దేశ నిర్మాణంలో బలమైన ఆర్థికశక్తిగా తెలంగాణ రూపొందిందని సిఎం కెసిఆర్ అన్నారు. గోల్కొండ కోటలో సీఎం కేసీఆర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ.. మిగతా 2లో..

## దేశ స్వాతంత్ర్య సముపార్జనలో
# కాంగ్రెస్సే కీలకం

- ఎందరో త్యాగధనుల పోరాటమే ఈ స్వేచ్ఛ
- టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి
- పార్టీ వీడొద్దు.. ఏడాది ఓపిక పట్టండి
- సర్పంచ్, ఎంపీటీసీలను అధికార పార్టీ కొనుగోలు చేస్తోంది
- పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపణ

హైదరాబాద్,అగస్టు15: బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్య్రం తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఉద్యమం నడిచిందని, పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొన్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఈ ఉద్యమంలో లక్షలాది మంది జైళ్ల పాలు అయ్యారని, వేలాది మంది ప్రాణత్యాగాలు చేశారన్నారు. బ్రిటిష్ వారిని తరిమి కొట్టి ప్రజలకు స్వేచ్ఛ వాయువులు అందించి స్వాతంత్య్రం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మిగతా 2లో..

## నేడు వికారాబాద్ లో నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం
### ప్రారంభించనున్న సీఎం కేసీఆర్

హైదరాబాద్,ఆగస్ట్15: నేడు వికారాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పర్యటించనున్నారు. నూతన సమీకృత కలెక్టరేట్‌తోపాటు టీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. మిగతా 2లో..

## ప్రజానాడి




## ప్రగతి భవన్‌లో జెండా ఆవిష్కరించిన సీఎం కేసీఆర్

- అసెంబ్లీలో జెండా ఎగురేసిన స్పీకర్ పోచారం
- మండలిలో పతాకావిష్కరణచేసిన గుత్తా సుఖేందర్
- ఎనిమిదేళ్లలో ఎంతో ప్రగతి
- కేసీఆర్ సంకల్పంతో వ్యవసాయాభివృద్ధి
- సిద్దిపేటలో జెండా ఆవిష్కరించిన మంత్రి హరీష్‌రావు
- నేడు ఆబిడ్స్‌లో జాతీయగీతాలాపనలో పాల్గొననున్న సీఎం

3లో



## బండి సంజయ్ యాత్రలో
# ఉద్రిక్తత

- ఉద్యోగాలపై బండిని ప్రశ్నించిన టీఆర్ఎస్
- వాగ్వాదాలతో ఇరువర్గాల మధ్య తోపులాట
- బీజేపీ కార్యకర్తలపై టీఆర్ఎస్ రాళ్లదాడి
- పోలీసుల తీరుపై మండిపడ్డ బండి
- టీఆర్ఎస్ నేతల కాళ్లకింద భూమి కదులుతోంది
- బండి సంజయ్‌పై దాడిపట్ల కిషన్ రెడ్డి ఆగ్రహం



జనగామ,అగస్టు15: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రలో ఉద్రిక్తత నెలకొంది. పాదయాత్రలో భాగంగా బండి సంజయ్ దేవరుప్పుల గ్రామంలో ప్రసంగిస్తుండగా టీఆర్ఎస్ నాయకుడు ఒకరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందని బండి సంజయ్ ప్రశ్నించిగా... దేశంలో ఎన్ని ఉద్యోగాలు కల్పించారని టీఆర్ఎస్ నాయకుడు బండి సంజయ్‌ని నిలదీశారు . ఈ క్రమంలోనే బీజేపీ నాయకులపైకి టీఆర్ఎస్ నాయకులు రాళ్ళ దాడి చేశారు. వాగ్వాదానికి దిగిన టీఆర్ఎస్ నాయకులు బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే ఈ సందర్భంలోనే సీపీ మిగతా 2లో..

## ఎవరికి ఉపయోగపడనున్నాయి
# ఈ ఉపఎన్నికలు ?

- మందుబాబులకు, రాజకీయ క్రీడాకారుల కొరకా ఈ ఎన్నిక ?
- లక్షల్లో పార్టీ సభ్యులున్నా వోట్లు కొనక తప్పదా ?




(ప్రజా మంటలు బ్యూరో)

మునుగోడు ఎన్నికలు ఎవరికి ఎక్కువ ఉత్సాహాన్ని ఇచ్చాయా అని చూస్తే, రాజకీయ పార్టీలకన్నా, అక్కడి ప్రజలకన్నా, మీడియా రంగంలో, అటు ప్రింట్, ఇటు ఎలక్ట్రానిక్స్ మీడియా లోని వారికే ఎక్కువ ఉత్సాహాన్ని, ఊపును ఇచ్చాయని చెప్పవచ్చు. రాజకీయ పార్టీలకు తప్పని తలనొప్పిగా మారిన మునుగోడు ఉపఎన్నికలు, అక్కడి రాజకీయ నిరుద్యోగులకు, ప్రచారం కోరుకొనే కొంతమందికి కొత్త అవకాశాలు చూపుతున్నాయి.

రాజకీయ పార్టీల కార్యకర్తలు, నాయకులు క్షణం కూడా తీరిక లేకుండా మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు, వ్యాఖ్యలకు సమాధానాలు చెప్పడంలో నిమగ్నమైపోయారు. ఇక సామాజిక మాద్యమాల గురించి చెప్పనక్కరలేదు. ఎవరికి తోచిన వ్యాఖ్యలు వారు చేస్తున్నారు. ఇక ఎవరు గెలుస్తారు అనే దానికన్నా, తాము నమ్ముకొన్న వర్గాన్ని ఎలా గెలిపించుకోవాలి, ఎదుటివారిపై ఎలా దుమ్ముపోయాలనే దాని పైనే చాలా మంది ఔత్సాహిక విశ్లేషకులు దఅష్టి పెట్టినట్టున్నారు. నిన్నటి వరకు మునుగోడు భౌగోళికంగా ఎక్కడ ఉందో తెలియని వారు కూడా ఇంటర్నెట్ లో వెతికి, అక్కడి ప్రజల మిగతా 2లో..



## అవినీతి, వారసత్వ రాజకీయాలపై
# పోరాడుదాం

మొదటిపేజీ తరువాయి..

సాకారం చేయాల్సిన బాధ్యత భారతీయులందరిపై ఉందని అన్నారు. అమృత సంకల్పంతో ముందుకు సాగాల్సిన సమయమిది అన్నారు. యావత్ జీవితాన్ని దేశం కోసం అంకితం చేసిన వాళ్లను మరువలేమని పేర్కొన్నారు. 76వ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు. వచ్చే 25 ఏళ్ల నాటికి శతాబ్ది ఉత్సవాలను అభివృద్దిన భారత్‌గా ఆవిష్కరించాలన్నారు. జాతి సంపద, ఐక్యతను కాపాడుతూ వచ్చే 25ఏళ్లలో భారత్‌ను సమున్నత దేశంగా తీర్చిదిద్దేందుకు పనిచేయాలని సూచించారు. ఇందుకోసం ప్రధాని.. ఐదు తీర్మానాలను ప్రతిపాదించారు. ప్రజలంతా వీటిపైనే తమ శక్తినంతా కేంద్రీకరించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్య్రం వచ్చి వందేళ్లు అయ్యే నాటికి.. మన దేశం కోసం పోరాడిన వారి కలలను సాకారం చేసి చూపించాలన్నారు. వచ్చే 25ఏళ్ల పాటు యువత దేశ అభివృద్ధి కోసం తమ జీవితాలను అంకితం చేయాలి. దేశమే కాకుండా మొత్తం మానవజాతి అభివృద్ధికి పాటుపడాలి. అదే భారతదేశానికి ఉన్న బలం. పెద్ద సంకల్పాలతో ముందుకు కదలాలి. స్వాతంత్య్ర శతాబ్ది ఉత్సవాల నాటికి 'భారత్ అభివృద్ధి చెందిన దేశ'మనే కల సాకారం కావాలి. ఇందుకోసం వచ్చే 25 ఏళ్ల పాటు ఐదు సూత్రాలపై దృష్టిసారించాలన్నారు. అభివృద్ధి చెందిన భారతం, .బానిసత్వం నిర్మూలన, 3ఘనమైన వారసత్వం, 4ఏకత్వం, .పౌరబాధ్యత ఇవే మన పంచప్రాణాలు అన్నారు. పంచప్రాణాల మార్గదర్శనంలో వచ్చే 25 ఏళ్లు సమష్టిగా పనిచేద్దాం అని అన్నారు. 130 కోట్ల మంది సంకల్పంతో ఇది సాధ్యమవుతుంది. 130 కోట్ల మంది ఒక అడుగు ముందుకు వేస్తే.. దేశం 130 కోట్ల అడుగులు ముందుకు వేస్తుందన్నారు. ప్రతిభ ఉన్నవారికే అవకాశాలు ఇవ్వాలని మోదీ అన్నారు. నూతన భారతదేశానికి ప్రతిభ మాత్రమే ఆధారమని బంధుప్రీతి, వారసత్వాల గురించి నేను మాట్లాడితే రాజకీయం గురించి ప్రస్తావిస్తున్నా అని అనుకుంటారు. కానీ, దురదృష్టవశాత్తు ఈ కుటుంబ రాజకీయాలే ప్రతిరంగంలో బంధుప్రీతిని పెంచి పోషించాయి. వీటన్నింటిని




మార్చాలంటే ప్రతిభ ఉన్నవారికే అవకాశాలు రావాలి. ఎవరైతే అర్హులు ఉంటారో వారికే అవకాశాలు దక్కాలన్నారు. రోవైపు, అవినీతిపైనా మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. అవినీతిని ప్రచారం చేసేవారిని శిక్షించాలని అన్నారు. అవినీతిని చూసి దేశం కోపగించుకుంటోంది తప్ప అవినీతిపరులను కాదు. ఈ తీరు మారాలి. అవినీతి చేసిన వ్యక్తులనూ శిక్షించాలన్న భావన ఏర్పడితేనే దేశం వేగంగా పురోగతి సాధిస్తుంది. మన సత్తా అంతా కూడగట్టుకొని అవినీతిపై పోరాడాలన్నారు. ఈ విషయంలో మేం సఫలమయ్యాం. ఆధార్, ప్రత్యక్ష నగదు బదిలీ, మొబైల్ ఫోన్లు ఉపయోగించి గడిచిన ఎనిమిదేళ్లలో రూ.2లక్షల కోట్ల నల్లధనాన్ని గుర్తించాం' అని మోదీ పేర్కొన్నారు. మహిళలను అందరూ గౌరవించాలని మోదీ దేశ ప్రజలకు సూచించారు. ఏ ఒక్కరూ మహిళల గౌరవం భంగం కలిగేలా ప్రవర్తించ కూడదని హితవు పలికారు. 'నారీ శక్తి'కి ప్రజలంతా మద్దతు పలకాలని అన్నారు. మహిళలను అవమానిం చడం సబబేనన్న ప్రవర్తన నుంచి బయటపడాలని స్పష్టం చేశారు. ఇందుకోసం అందరూ ప్రతిజ్ఞ చేయాలని చెప్పారు. ఐక్యభారతం ప్రపంచానికి చాలా నేర్పించాల్సిన అవసరం ఉంది. కుటుంబ నిర్మాణం నుంచే జాతి ఐక్యత ఏర్పడుతుంది. ఐక్య భారతంలో లింగసమానత్వం కీలక అంశం. కుటుంబాలలో కుమారులు, కుమార్తెలకు సమాన ప్రాధాన్యం ఇవ్వకపోతే.. ఐక్యత అనే ఆలోచనే ప్రమాదంలో పడుతుంది. ఇంట్లోనూ ఐక్యభావంతో మెలగాలి. అన్ని స్థాయిలలో వివక్ష పూర్తిగా సమసిపోవాలని మోదీ అన్నారు. స్వాతంత్య్ర శతాబ్ది ఉత్సవాల నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. ఇందుకోసం దేశప్రజలకు ఐదు సూత్రాలు బోధించారు. వీటిపైనే వచ్చే 25 ఏళ్ల పాటు పనిచేయాలని పిలుపునిచ్చారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చి, బానిసత్వం జాడలను సమూలంగా తొలగించేందుకు దేశప్రజలంతా కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు నిచ్చారు. మంగళ్ పాండే, రాజ్ గురు, తాంతీయ తోపే, అష్ఫాకుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మల్, భగత్ సింగ్, బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు వంటి వాళ్లు ఆంగ్లేయ పాలకులకు దడ పుట్టించారు. రాణి లక్ష్మీబాయి, బేగం హజ్రత్ మహల్ భారత నారీ శక్తి సంకల్పం ఎలా ఉంటుందనేది ప్రపంచానికి చూపించారు. వీరందరినీ గుర్తు చేసుకున్నప్పుడల్లా ప్రతి భారతీయుడు గర్వంతో ఉప్పొంగుతాడని మోడీ చెప్పారు. దేశపు మట్టిపై ఉన్న ప్రేమతో స్వాతంత్య సమర యోధులు వీరోచిత పోరాటం చేసి.. మనకు స్వాతంత్యాన్ని సాధించి పెట్టారని ప్రధాని మోడీ గుర్తుచేశారు. భిన్నత్వంలో ఏకత్వమే భారత్ కు ఉన్న గొప్ప మహత్తర శక్తి అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి మాతృక భారతదేశమన్నారు. 75 ఏళ్లలో మన దేశం ఎన్నో ఎత్తుపల్లాలను చూసింది. దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సంకల్పంతో మేం ముందుకు కదులుతున్నాం. తిరంగా యాత్రల ద్వారా యావత్ దేశం ఏకతాటిపైకి వచ్చింది. దేశాన్ని ఏకం చేసే మహత్తర శక్తి మువ్వన్నెల జెండాకు ఉందని ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలు నిరూపిం చాయి. 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్' అని మేం పిలుపునిస్తే.. 'సబ్ కా విశ్వాస్.. సబ్ కా ప్రయాస్' ద్వారా దేశ ప్రజలంతా మా ప్రయత్నంలో భాగస్తులయ్యారని మోడీ అన్నారు.వచ్చే 25 ఏళ్లలో దేశ ప్రజలు 5 అంశాలపై ప్రధాన దృష్టిపెట్టాలి. 2047 సంవత్సరంకల్లా దేశ స్వాతంత్య సమరయోధుల కలలను సాకారం చేయాలనే లక్ష్యంతో ముందుకు కదలాలి. ఆ ఐదు అంశాల్లో మొదటిది.. అభివృద్ధిచెందిన దేశంగా భారత్ ను నిలపడం. రెండోది.. దేశంలో ఇంకా ఎక్కడైనా కొంచెం బానిసత్వం ఉన్నా నిర్మూలించాలి. మూడోది.. దేశ చరిత్ర, స్వతంత్ర పోరాట యోధుల త్యాగాలపై గౌరవం ఉండాలి. నాలుగోది.. ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలి. ఐదోది.. దేశం కోసం దేశ లక్ష్యాల కోసం కృషిచేయాలనే వజ్ర సంకల్పం మనలో ఉండాలి అని మోడీ చెప్పారు. ప్రస్తుతం 25 ఏళ్ల వయసు ఉన్న యువత.. మరో 25 ఏళ్ల తర్వాత 50 ఏళ్లకు చేరుతారు. అప్పటిలోగా మన భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చే సంకల్పంతో యువత పురోగమించాలని మోడీ పిలుపునిచ్చారు. మనం ఏది చేసినా.. 'ఇండియా ఫస్ట్' దృక్పథంతో చేయాలి. అప్పుడే దేశంలో, దేశ ప్రజల్లో ఐకమత్య భావన ఏర్పడుతుంది. స్త్రీ, పురుష సమానత్వం లేనిదే.. సమానత్వ భావనకు పరిపూర్ణత చేకూరదని ఆయన తెలిపారు. మహిళలను గౌరవించడం అనేది నవ భారత కలలను సాకారం చేసేందుకు పునాదిగా మారుతుందని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోటపై త్రివర్ణపతాకం ఎగురవేశారు. వరుసగా తొమ్మిదోసారి ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు సైనికుల నుంచి ప్రధాని మోడీ గౌరవ వందనం స్వీకరించారు. దేశ ప్రజలందరికీ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రకోట వద్దకు విచ్చేసే ముందు జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు ప్రధాని. రాజ్‌ఘాట్‌కు వెళ్లిన మోదీ.. గాంధీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. స్వాతంత్య్ర వేడుకల నేపథ్యంలో దిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎర్రకోట చుట్టూ 10 వేల మంది పోలీసులు, భద్రతా బలగాలను మోహరించారు. వేడుకలకు హాజరయ్యే ఏడువేల మంది కోసం బహుళ అంచెల భద్రత ఏర్పాటుచేసారు. ఇందులో భాగంగా ముఖ కవళికలను గుర్తించే కెమెరాలు, వెయ్యి సీసీ కెమెరాలు, మొబైల్ కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశారు. ఎర్రకోట చుట్టూ 5 కిలోమీటర్ల పరిధిలో 'నో కైట్ ఫ్లైల జోన్'గా ప్రకటించారు. వేడుకలు జరిగే వేదిక వద్దకు ఎలాంటి గాలిపటాలు, బుడగలు, చైనా లాంతర్లు వంటివి రాకుండా చూసేందుకు ప్రత్యేకంగా 400 మంది సిబ్బందిని వ్యూహాత్మక ప్రాంతాల్లో అవసరమైన పరికరాలతో సిద్ధంగా ఉంచారు. 100 పోలీసు వాహనాలు, పీసీఆర్ వ్యాన్లు, తక్షణ స్పందన బృందాలను మోహరించారు. ఎర్రకోట పరిసరాల్లో షార్ప్ షూటర్స్, ఎన్ఎస్‌జీ స్నైపర్లు, మెరికల్లాంటి స్వాట్ కమాండోలు, డాగ్ స్క్వాడ్స్‌ను రంగంలోకి దించారు. డ్రోన్ దాడులను తిప్పికొట్టేందుకు యాంటీ డ్రోన్ వ్యవస్థ ఏర్పాటు చేశారు. 4 కిలోమీటర్ల దూరంలోని డ్రోన్‌లను గుర్తించి, నేలకూల్చేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎర్రకోట పరిసరాలు బయటకు కనిపించకుండా, ఇతరులు లోపలికి వెళ్లకుండా చర్యలు చేపట్టారు. ఎర్రకోట చుట్టూ ఉన్న 8 మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల నుంచి సోమవారం ఉదయం 10 గంటల వరకు సెంట్రల్ దిల్లీలో ఆంక్షలు అమల్లో ఉన్నాయి. పారా గ్లైడింగ్, హాట్ ఎయిర్ బెలూన్, రిమోట్ పైలట్ ఎయిర్ క్రాఫ్ట్‌లపై మంగళవారం వరకు నిషేధం విధించారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్క రించుకుని ఇప్పటికే ప్రభుత్వం 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్' పేరుతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వేడుకలకు కొత్త శోభను తీసుకొచ్చింది. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములవుతూ ప్రజలు తమ నివాసాలపై మువ్వన్నెల పతాకాలను రెపరెపలాడిస్తూ మురిసిపోతున్నారు. గత రెండు స్వాతంత్య దినోత్సవాలు కొవిడ్-19 కారణంగా ఒకింత ఆంక్షల నడుమ జరిగాయి. ఈసారి రెట్టించిన ఉత్సాహంతో జెండా పండగను జాతి యావత్తూ ఘనంగా నిర్వహించుకుంది. ఇప్పుడు కరోనా భయాలు దాదాపు తొలగిపోయిన స్థితికి చేరుకోవడం, ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడంతో రెట్టింపు ఉత్సాహంతో వేడుకలు చేసుకున్నారు.

## నేడు వికారాబాద్ లో నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం

మొదటిపేజీ తరువాయి..

మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో సోమవారం సాయంత్రం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లాకు తొలిసారి వస్తున్న సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం పలకడంతోపాటు బహిరంగసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్‌కు వికారాబాద్ జిల్లాపై ప్రత్యేక అభిమానం ఉన్నదని, జిల్లా సమగ్ర అభివృద్దే లక్ష్యంగా సీఎం పలు అభివృద్ధి పథకాలు మంజూరు చేస్తున్నారని తెలిపారు. అనంతగిరిలో మెడికల్ కాలేజీ కోసం 30 ఎకరాల భూమి కేటాయించారని చెప్పారు. తొలి విడతలోనే జిల్లాకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను మంజూరు చేశారని మంత్రి గుర్తుచేశారు. సమీకృత కలెక్టరేట్‌కు 34 ఎకరాల భూమి కేటాయించగా రూ.60.70కోట్లు వెచ్చించి నిర్మాణం చేపట్టామని తెలిపారు. పలు రాష్ట్రాల్లో సెక్రటేరియేట్లు సైతం మన కలెక్టరేట్ల స్థాయిలో ఉండవని చెప్పారు. తాండూరులో ఆటోనగర్, పాలిషింగ్ యూనిట్ల ఏర్పాటు, మార్కెట్‌యార్డు కోసం స్థలం కేటాయించినందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.



## సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్న
# కేంద్ర ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

సెస్సుల విధింపు రూపంలో దొడ్డిదారిన ఆదాయం సమకూర్చుకుంటున్నదని అన్నారు.. దీని ద్వారా రాష్ట్రాలకు 2022-23లో రావాల్సిన ఆదాయంలో 11.4 శాతం ఆదాయానికి గండి కొట్టిందన్నారు. అంటే రాష్ట్రాలకు 41 శాతం వాటా రావాల్సిన చోట 29.6 శాతం మాత్రమే ఇచ్చి అన్యాయం చేస్తున్నది. ఇది చాలదన్నట్లు రాష్ట్రాల ఆర్థిక స్వేచ్ఛను దెబ్బతీస్తూ నిరంకుశంగా రకరకాల ఆంక్షలు విధిస్తున్నది. రాష్ట్రాలు ఎఫ్ఆర్బీఎం పరిమితిలో తీసుకొనే రుణాల మీద సైతం కేంద్రం కోతలు విధిస్తున్నదని తెలిపారు.

తెలంగాణ అప్పులన్నీ చట్టాలకు లోబడి, ఎఫ్ఆర్బీఎం పరిమితిలో తీసుకున్నవేనని అన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తి అంటూ.. ఆదర్శాలను వల్లించే కేంద్ర సర్కారు ఆచరణలో మాత్రం అధికారాల కేంద్రీకరణకు పాల్పడుతున్నదని కేసీఆర్ పేర్కొన్నారు. రైతు వ్యతిరేకమైన నల్ల చట్టాలను కేంద్రం ఈవిధంగానే రుద్దాలని చూసింది. ఆ చట్టాలకు వ్యతిరేకంగా దేశ రైతాంగం తిరగబడటంతో తోక ముడిచింది. రాజధాని ఢిల్లీలో నిరసన చేపట్టిన రైతుల మీద విచక్షణా రహిత హింసను ప్రయోగించటమే కాకుండా, వారిని దేశ ద్రోహులుగా చిత్రించే ప్రయత్నానికి సైతం కేంద్ర సర్కారు ఒడిగట్టింది. చిట్ట చివరికి రైతుల పోరాటానికి తలవొగ్గి నల్లచట్టాలను వెనక్కి తీసుకున్నది. స్వయంగా దేశ ప్రధానే రైతులకు బహిరంగ క్షమాపణలు చెప్పవలసి వచ్చిందని కేసీఆర్ గుర్తు చేశారు. పసిపిల్లలు తాగే పాలు మొదలుకొని, శ్మశానవాటికల నిర్మాణం దాకా ప్రజల అవసరాలన్నిటి మీద కేంద్రం ఎడాపెడా పన్నులు విధిస్తూ పేద, మధ్యతరగతి ప్రజలపై విపరీతమైన భారం మోపుతున్నదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత, కేంద్రం ఆ బాధ్యతను సరిగా నిర్వర్తించకపోగా పేదలకు అందించే సంక్షేమ పథకాలకు ఉచితాలు అనే పేరును తగిలించి అవమానించడం గర్హనీయం అన్నారు.

కేంద్ర సర్కారు అసమర్థ నిర్వాకం వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడిందని కేసీఆర్ మండిపడ్డారు. ద్రవ్యోల్బణం పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో రూపాయి విలువ నానాటికి తీసికట్టు నాగంభొట్లు అన్న తీరుగా ఎన్నడూ లేనంతగా పడిపోయింది. దేశంలో నిరుద్యోగం తీవ్రతరమౌతున్నది. కేంద్రంలో అధికారంలో ఉన్న పెద్దలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు విద్వేష రాజకీయాలతో ప్రజలను విభజిస్తూ నీచమైన ఎత్తుగడలకు పాల్పడుతున్నారని సీఎం కెసిఆర్ మండిపడ్డారు.

## దేశ నిర్మాణంలో బలమైన..
# ఆర్థికశక్తిగా తెలంగాణ

రాష్ట్ర

మొదటిపేజీ తరువాయి..

సమైక్య రాష్ట్రంలో అంధకారంలో కొట్టుమిట్టాడిన తెలంగాణ.. ఇవాళ అన్ని రంగాలకు 24 గంటలపాటు విద్యుత్తును అందిస్తూ.. ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభంతో సతమతమైన తెలంగాణ నేడు స్వరాష్ట్రంగా 11.6 శాతం రికార్డు స్థాయి వ్యవసాయ వృద్ధిరేటు తో దేశానికి అన్నం పెడుతూ అన్నపూర్ణగా అవతరించిందని చెప్పారు. జాతీయోద్యమ స్ఫూర్తితో, అహింసా మార్గంలో, శాంతియుత పంథాలో తెలంగాణ రాష్ట్రాన్నిసాధించుకున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. స్వాతంత్య్ర పోరాట వీరుల ఆశయాలకు అనుగుణంగా పరిపాలన సాగించుకుంటున్నామని చెప్పారు. స్వతంత్ర భారతంలో 60 సంవత్సరాలు తన అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం ఉద్యమించిన తెలంగాణ స్వరాష్ట్రంగా అవతరించి, నేడు దేశానికే దిక్సూచిగా మారి దేదీప్యమానంగా వెలుగొందుతోందని అన్నారు. ప్రతి రంగంలోనూ దేశం నివ్వెరపోయే ఫలితాలు సాధిస్తూ, ప్రగతి పథంలో రాష్ట్రం పరుగులు పెడుతోందన్నారు. ప్రజల ఆశీర్వాద బలం, ప్రజా ప్రతినిధుల నిరంతర కృషి, ప్రభుత్వ సిబ్బంది అంకితభావం వల్ల తెలంగాణ రాష్ట్రం అపూర్వ విజయాలు సొంతం చేసుకుంటోందన్నారు.

ఇంటింటా నల్లాలతో స్వచ్ఛమైన తాగునీటిని 100 శాతం గ్రామాలకు సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. గొర్రెల పెంపకంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిందన్నారు. 12.01 శాతం ఉత్పత్తి రంగ వృద్ధిరేటుతో పారిశ్రామిక ప్రగతిలో అగ్రగామిగా తెలంగాణ నిలిచిందని వివరించారు. ఐటి రంగ ఎగుమతుల్లో దేశంలోనే అత్యధికంగా 26.14 శాతం వృద్ధిరేటుతో అప్రతిహతంగా దూసుకుపోతున్న రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. 'తెలంగాణకు హరితహారం' పథకం సాధించిన ఫలితాలతో రాష్ట్రం ఎటు చూసినా ఆకుపచ్చదనంతో అలరారుతోందని చెప్పారు. ఎనిమిదేళ్ల స్వల్ప వ్యవధిలో తెలంగాణ అత్యంత బలమైన ఆర్థికశక్తిగా ఎదిగిందని చెప్పారు. రాష్ట్రం అవతరించిన మొదటి సంవత్సరం 2014-15లో రాష్ట్ర ఆదాయం రూ. 62 వేల కోట్ల రూపాయలు ఉంటే.. 2021 నాటికి 1 లక్షా 84 వేల కోట్ల రూపాయలకు పెంచుకోగలిగామని



చెప్పారు. ఏడేండ్లలోనే తెలంగాణ రాష్ట్ర రాబడి మూడు రెట్లు పెరిగిందన్నారు. నేడు దేశంలోనే బలమైన ఆర్థిక సంపత్తి కలిగిన రాష్ట్రంగా తెలంగాణ ఎదిగిందన్నారు.

గత ఏడేండ్లుగా రాష్ట్ర స్వంత పన్నుల ఆదాయం (ఎస్.ఓ.టి.ఆర్)లో 11.5 శాతం వృద్ధిరేటుతో తెలంగాణ దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచిందని, ఇదే విషయాన్ని కంఎ÷-టోల్రర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక వెల్లడించిందని తెలిపారు. ఇది మన రాష్ట్రానికి గర్వకారణమని, ఆషామాషీగానో, అయాచితంగానో ఈ పెరుగుదల రాలేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పాటించిన ఆర్థిక క్రమశిక్షణ, అడుగడుగునా ప్రదర్శించిన పారదర్శకత, అవినీతిరహిత పరిపాలన వల్లనే రాష్ట్ర ఆదాయ వనరుల్లో అనూహ్యమైన పెరుగుదల సాధ్యమైంది చెప్పారు. 2014, 15లో రాష్ట్రం ఏర్పడిన నాడు రాష్ట్ర జీ.ఎస్.డి.పి. 5 లక్షల 5 వేల 849 కోట్ల రూపాయలు కాగా, 2021-22 నాటికి 11 లక్షల 48 వేల 115 కోట్ల రూపాయలకు చేరిందని చెప్పారు. గత ఏడేండ్లలో రాష్ట్ర జి.ఎస్.డి.పి 127 శాతం పెరిగిందని, అదే సమయంలో దేశ జీడీపీ 90 శాతం మాత్రమే పెరిగిందన్నారు. తెలంగాణ వృద్ధి రేటు భారతదేశ వృద్ధిరేటుకంటే 27 శాతం అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన అద్భుత ప్రగతికి ఇది ప్రబల నిదర్శనమని చెప్పారు. 2013, 14లో సుమారు 1 లక్ష రూపాయలు మాత్రమే ఉన్న రాష్ట్ర తలసరి ఆదాయం, రాష్ట్ర ప్రభుత్వ కృషి వల్ల 2021, 22 నాటికి 2 లక్షల 75 వేల రూపాయలకు పెరిగిందని సీఎం కేసీఆర్ చెప్పారు. ప్రస్తుత జాతీయ తలసరి ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయల కంటే రాష్ట్ర తలసరి ఆదాయం 84 శాతం అధికంగా ఉండటంగర్వించాల్సిన విషయమని చెప్పారు. జాతీయ తలసరి ఆదాయం కంటే రాష్ట్ర తలసరి ఆదాయం అంతకంతకూ పెరుగుతూనే ఉందని, ఇది శుభపరిణామం అని అన్నారు. గత ఏడేండ్లలో వ్యవసాయం దాని అనుబంధ రంగాల పరిమాణం రెండున్నర రెట్లు పెరిగిందని, అదే సమయంలో పారిశ్రామిక రంగం 2 రెట్లు, సేవా రంగం 2. 2 రెట్లు పెరిగాయన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లోనూ అభివృద్ధి గతం కన్నా రెట్టింపు స్థాయిలో సాగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల మీద, వ్యవసాయ రంగం మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్ల వ్యవసాయం, దాని అనుబంధ రంగాలలో అత్యధిక అభివృద్ధి సాధ్యమైందన్నారు.

స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా, ఉత్తేజంగా నిర్వహించుకుంటున్న తెలంగాణ ప్రజలకు, యావత్ భారతజాతికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి భారతీయుని హృదయం ఉప్పొంగిపోయే విశిష్ట సందర్భమిది అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిందన్నారు. 1 కోటి 20 లక్షల జెండాలను ప్రభుత్వమే తెలంగాణ కార్మికుల చేతులతోనే తయారు చేయించి ఇంటింటికీ ఉచితంగా అందజేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుకు తెలంగాణ ప్రజానీకం ప్రతి ఇంటిపై జాతీయ పతాకాలను ఎగరేయటంతో యావత్ రాష్ట్రం త్రివర్ణశోభితమై మెరిసి.. మురిసి పోతుందని అన్నారు. భారత స్వాతంత్య్ర వజ్రోత్సవాల సందర్భంగా దేశం స్వేచ్ఛా వాయువులను పీల్చుకోవడం కోసం తమ ప్రాణాలను ధారపోసిన మహనీయుల త్యాగాలను ఘనంగా స్మరించుకోవటం అందరి బాధ్యత అని సీఎం కేసీఆర్ అన్నారు. భారత స్వాతంత్య్ర పోరాట చరిత్రను, ఆదర్శాలను, విలువలను నేటితరానికి తెలియజేయాలనే సత్సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం 15 రోజుల పాటు భారత స్వాతంత్య్ర వజ్రోత్సవాలను నిర్వహిస్తోందని, ఈనెల 22వ తేదీ వరకు దేశభక్తిని చాటే అనేక కార్యక్రమాలను రాష్ట్రమంతటా నిర్వహించుకుంటున్నామని చెప్పారు. ఎందరో మహనీయుల త్యాగఫలంతో ఇవాళ మనమందరం అనుభవిస్తున్న స్వాతంత్య్రం అన్నారు. స్వాతంత్య్ర పోరాటంలోనూ, నవభారత నిర్మాణంలోనూ మహోన్నతమైన పాత్ర పోషించిన తొలిప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, తొలి హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్, మహోన్నత తాత్వికుడు, సంస్కర్త, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనుభావుల సేవలు చిరస్మరణీయం అని గుర్తు చేశారు. భారత స్వాతంత్య్ర సముపార్జన కోసం దేశమంతటా జరిగిన పోరాటంలో తెలంగాణ వీరులు ఉజ్వలమైన పాత్రను పోషించారని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. తుర్రేబాజ్ ఖాన్, రాంజీ గోండు, మౌల్వీ అలావుద్దీన్, భారత కోకిల సరోజినీ నాయుడు, సంగెం లక్ష్మీబాయి, రామానంద తీర్థ, పీవీ నర్సింహారావు మొదలైన వారు సాహసోపేతంగా చేసిన పోరాటం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. అణగారిన దళితజాతి సమగ్ర అభ్యున్నతే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మకమైన దళితబంధు పథకాన్ని అమల్లోకి తెచ్చిందని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. దళితుల జీవితాల్లో తరతరాలుగా నిండిన చీకట్లను చీల్చే కాంతిరేఖగా దళితబంధు దేశానికి దిశా నిర్దేశనం చేస్తున్నదన్నారు. 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో దళితుల జీవితాల్లో చెప్పుకోదగిన మార్పు రాలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు.

భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన పోరాట ఫలితంగా వారి బతుకుల్లో ఒక మేరకు వెలుతురు ప్రసరించింది. కానీ, ఆ తర్వాత గొప్ప ప్రయత్నమేదీ జరగలేద న్నారు.. దేశంలో దళితవర్గం పట్ల సామాజిక వివక్ష, అణచివేత నేటికీ కొనసాగుతున్నది. ఫలితంగా దళితవాడలు వెనుకబాటుతనానికి చిరునామాలుగానే మిగిలిపోయాయని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. గోల్కొండ కోటపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం సీఎం కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణలో దళితబంధు పథకాన్ని ఒక సంక్షేమ పథకంగానే కాదు, ఒక సామాజిక ఉద్యమంగా అమలు పరుచుకుం టున్నాం. యావత్ దళిత జాతి స్వశక్తితో, స్వావలంబనతో జీవించాలనే వజ్ర సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలుచేస్తున్నది. ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని బ్యాంకు లింకేజీ లేకుండా తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా గ్రాంటు రూపంలో అందిస్తున్నది. ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడితో తమకు నచ్చిన, వచ్చిన పనిని లబ్ధిదారులు స్వేచ్ఛగా ఎంచుకోవచ్చు. ఏ విషయంలోనూ ఎటువంటి ఆంక్షలు విధించకపోవటమే ఈ పథకం గొప్పతనం అని కెసిఆర్ తెలిపారు.

దళితబంధు పథకం కింద ఇప్పటికే చాలామంది దళితులు స్వయం ఉపాధి మార్గాన్ని చేపట్టి ఆనందం వ్యక్తం చేస్తున్నారని కేసీఆర్ వెల్లడించారు. ఆర్థిక సాయానికి అదనంగా ప్రభుత్వం లబ్ధిదారుల భాగస్వా మ్యంతో 'దళిత రక్షణ నిధి'ని కూడా ఏర్పాటు చేసింది. దళితబంధు ద్వారా లబ్దిపొందిన కుటుంబం ఏదైనా ఆపదకు గురైతే, ఆ కుటుంబాన్ని తిరిగి ఆర్థికంగా నిలబెట్టడానికి ఈ నిధి దోహద పడుతుందన్నారు. దళితులు వ్యాపార రంగంలోనూ పైకి ఎదగాలనే సంకల్పంతో, ప్రభుత్వ లైసెన్సులు పొంది ఏర్పాటు చేసుకొనే లాభదాయక వ్యాపారాలలో దళితులకు పదిశాతం రిజర్వేషన్లను ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఇటీవల రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయిన 2,616 వైన్ షాపుల్లో 261 షాపులు దళితులకు కేటాయించింది. రాష్ట్రవ్యాప్తంగా దళితులందరికీ దశలవారీగా దళితబంధు ప్రయోజనాన్ని ప్రభుత్వం అందజేస్తుంది. గత ఏడాది దళితబంధు పథకం ద్వారా దాదాపు 40 వేల కుటుంబాలకు లబ్ది చేకూరింది అని కేసీఆర్ తెలిపారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక్కో దళిత కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున, 1,70,700 కుటుంబాలకు అందివ్వడం లక్ష్యంగా పెట్టుకున్నదని సీఎం తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్లో దళితబంధు పథకానికి 17,700 కోట్ల రూపాయలు కేటాయించింది. తద్వారా మొత్తం 2 లక్షల కుటుంబాలకు దళితబంధు ప్రయోజనాన్ని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని సీఎం స్పష్టం చేశారు.



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కథలపూర్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎంపిపి జవ్వాజి రేవతి ఆవిష్కరించారు. పాల్గొన్న వైస్ ఎంపీపీ కిరణ్ రావు, ఎంపీటీసీలు మాల్యాల రమేష్, బాధినేని రమేష్, దొప్పల హైమావతి, కో అప్షన్ ఎం.డీ రఫీక్, ఎంపీడీఓ నవీన్ కుమార్, ఎంపీ ఓ ప్రవీణ్, మండల పరిషత్ సభ్యులు, కార్యదర్శులు



దేశ స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవాల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసి, వందన సమర్పన చేసిన రాష్ట్ర మానవహక్కుల కమీషన్ చైర్మన్ జి. చంద్రయ్య



స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాల వేడుకలో భాగంగా ఉత్తమ నయాబ్ తహసీల్దార్ జనగామ కలెక్టర్ ఆఫీస్ సిహెచ్ శంకర్ కు ప్రశంసా పత్రం అందజేసిన జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య, మినిస్టర్ ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి.



జనగామ నాయి బ్రాహ్మణసంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జిల్లెల్ల గణేష్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్ ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలను నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. పాల్గొన్న కోశాధికారి శ్రీరాములు, జంపాల శ్రీనివాస్, కడింగుల రాంచందర్, భాస్కర్, రమేష్, లింగం సంజీవ్, శంకర్, గణపతి, సంతోష్, క్రిష్ణ, ఉపేందర్, శరత్.



జనగామ జిల్లా పరిషత్ లో 75వ స్వాతంత్ర్యదినోత్సవం వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి. పాల్గొన్న జెడ్పీటీసీ దీపిక రెడ్డి, ఎంపిపి కళింగరాజు, సిఇఓ విజయలక్ష్మి, డిప్యూటీ సీఈఓ వసంత

# ప్రజా సంగ్రామ యాత్ర

**చిల్పూర్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ



మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతంగా పూర్తి కావాలని మాదాసు వెంకటేష్ ఆధ్వర్యంలో పాలకుర్తి లోని శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో తోకల సంపత్ రెడ్డి, బాణాల శ్రీనివాస్, గాలి రాజు, నామాల రాహుల్, ఆవుల సుధాకర్, కందుకూరి రజినీకరు, కనకం ప్రవీణ్, సాదం భీమన్న తదితరులు పాల్గొన్నారు.



75వ స్వతంత్ర దినోత్సవ వజ్రోత్సవాల సందర్భంగా కర్ణ కంటి మంజులరెడ్డి ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలో భారీ ర్యాలీ. పెద్ద ఎత్తున పాల్గొన్న మంజులక్క యువసేన సభ్యులు

### కరీంనగర్ జిల్లా నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ ఆగస్టు 15 ( ప్రజామంటలు):** 75 వ స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవాల సందర్భంగా జిల్లా నాయీ బ్రాహ్మణ సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం మొండయ్య నాయీ అధ్యక్షతన జిల్లా విద్యార్థి వసతి గృహం (ఉజ్వల పార్కు దగ్గర) జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎర్రబోజ్జు నర్సయ్య నాయీ, జిల్లా ప్రదాన కార్యదర్శి పగడాల జయరాం నాయీ, జిల్లా ఉపాధ్యక్షులు నగర గౌరవ అధ్యక్షుడు అవుదుర్తి లక్ష్మణ్ కూమర్ నాయీ, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మునురి కూమర్ నాయీ, నాగవెల్లి రాజేష్ నాయీ, గర్షకుర్తి పరమేష్ నాయి,సహాయ కార్యదర్శి సోన్నాయిల స్వామి నాయీ, జిల్లా ప్రచార కార్యదర్శి గడ్డం వీరేంద్రర్ నాయీ, నగర అధ్యక్షులు జంపాల సంపత్ నాయీ గారు, నగర ప్రధాన కార్యదర్శి కంది వేంకటేశ్ నాయీ గారు, నగర ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేష్ నాయి, నిమ్మకంటి రమేష్ నాయీ, సమ్మెట శీనివాస్ నాయీ, కొండూరు అంబదాస్ నాయీ, హరి ప్రసాద్ నాయీ, జంపాల బిక్షపతి నాయీ, జనగామ వెంకటేష్ నాయీ, మహేందర్



నాయీ, ప్రయ్యావుల మహేష్ నాయీ, బత్తిని వేంకటేశ్ నాయీ, ఓరుగంటి వేణు నాయి, కోతగట్టు ప్రభాకర్ నాయీ, కోతగట్టు శీనివాస్ నాయీ, కమిటీ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఘనంగా వజ్రోత్సవాలు

**సంక్షేమ శాఖల మంత్రి ఈశ్వర్**

**ధర్మపురి ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** దేశ స్వాతంత్ర్య సాధన



అనంతరం ఏడున్నర దశాబ్దాల చారిత్రక సన్నివేశ నేపథ్యంలో కేసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య వజ్రోత్సవాలని అత్యంత ఘనంగా ప్రతిష్టాత్మకంగా తెలంగాణ అంతటా నిర్మిస్తున్నదని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం ధర్మపురి నియోజక వర్గ కేంద్రంలో ఆయన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పట్టణ ప్రముఖులు, వేలాది మంది విద్యార్థుల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడారు. స్వాతంత్ర్య దినాన్ని గుర్తు చేసుకునేలా దేశవ్యాప్తంగా ఈ రోజు వేడుకలను జరుపుకుంటున్న వేళ ధర్మపురి పట్టణంలో అనేకమంది సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించు కోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్, 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవాన్ని చాలా ఘనంగా నిర్వహించాలన్న ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్రంలో వజ్రోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 12 రోజుల పాటు జరిగే కార్యక్రమాలలో ప్రజలందరూ మమేకమై దేశంలో స్వాతంత్ర్య దినం యొక్క ప్రాముఖ్యత, అనేకమంది నాయకుల త్యాగాలు, స్వాతంత్ర్య పోరాటాలు, ఘట్టాలు స్మరించుకునేలా వజ్రోత్సవాలు జరుపు కుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన పట్టణ వాసులకు 75వ, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కేరళ ఆంగ్ల మాధ్యమ పాఠశాల చిన్నారులను మంత్రి స్వయంగా భుజాలు తట్టి అభినందించారు.

# త్రిభాషా కవితా సంకలనం ఆవిష్కరణ

**కరీంనగర్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** భారత అమృత మహోత్సవాల త్రి భాషా కవితా సంకలనం (భారత కి ఆజాది కా అమృత్ మహోత్సవ్) ఆవిష్కరణ భారత అమృత ఉత్సవాల ఘన వైభవాలను, దేశభక్తిని, జాతీయ సమైక్యతా స్ఫూర్తిని కీర్తిస్తూ, తెలుగు, హింది, ఇంగ్లీష్ మూడు భాషల్లో వెలువడిన కవితా సంకలనాన్ని కరీంనగర్ శరత్ సాహితీ కళా స్రవంతి అధ్యక్షులు, పుస్తక సంపాదకులు డా. సబ్బని లక్ష్మీ నారాయణ శనివారం వారి సంస్థ కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరిలో జాతీయ స్ఫూర్తిని రగిలించడానికి ఈ కవితా సంకలనం ఉపయోగ పడుతుంది అని వారు అన్నారు. ఈ పుస్తకంలో 75 మంది కవులు తెలుగు, హింది,ఇంగ్లీష్ భాషల్లో రాసిన 102 కవితలు ఉన్నాయి. హైదరాబాద్ గీతా ప్రకాషన్ ప్రచురణ సంస్థ వారు దీనిని ప్రచురించారు. ఈ సందర్భంగా జూమ్ వేదికగా కూడా సమావేశం నిర్వహించి దేశంలోని వివిధ ప్రాంతాలలో గల ఈ సంకలనం లోని కవులతో అనుసంధానించి, అమృతోత్సవాల స్ఫూర్తిని డా. సబ్బని లక్ష్మీ నారాయణ వివరించారు. ఈ కవితా సంకలనం సంపాదకుడు డా. సబ్బని లక్ష్మీ నారాయణ తో పాటు సంస్థ ప్రధాన కార్యదర్శి సంకేపల్లి నాగేంద్ర శర్మ, కవితా సంకలనంలోని కవులు, ఛత్రపతి శివాజీ, గుండు రమణయ్య మరియు కామిరెడ్డి నారాయణ రెడ్డిలు




పాల్గొన్నారు. గంటసేపు జరిగిన జూమ్ కార్యక్రమములో 20 మంది కవులు పాల్గొన్నారు. జాతీయ స్ఫూర్తితో భవిష్యత్తు లో మరిన్ని సంకలనాలు వెలువరించనున్నట్లు సంపాదకులు డా. సబ్బని లక్ష్మీ నారాయణ తెలిపారు.

# లయన్స్ ఆధ్వర్యంలో చారిత్రాత్మక కార్యక్రమం

**ఒకే చోట 75 జాతీయ పతాకాల ఆవిష్కరణ**

**రాయికల్ ఆగస్టు 15( ప్రజామంటలు):** భారత దేశం సర్వమతాల సమ్మేళనం దేశ ఔన్నత్యాన్ని చాటుతు జాతీయ సమైక్యతను పెంపొందించడమే ధ్యేయంగా 75 సంవత్సరాల స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దుకాణాల సముదాయం ముందు ఒకే సమయంలో 75జాతీయ జెండాలను 75మంది ఆవిష్కరించి చరిత్ర సృష్టించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎద్దండి దివాకర్ రెడ్డి, డిసీలు మ్యాకల రమేశ్, బత్తిని భూమయ్య, ప్రోగ్రామ్ చైర్మన్ కాటిపల్లి రాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, మున్సిపల్ కమీషనర్ గంగుల సంతోష్ కుమార్,ఎస్సై కిరణ్ కుమార్, కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు, మ్యాకల అనురాధ, దివ్య అనిల్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రంజీత్, కోశాధికారి కడకుంట్ల నరేష్, ఉపాధ్యక్షులు మచ్చ శేఖర్, లయన్స్ క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్, కడకుంట్ల జగదీశ్వర్, కట్ల నర్సయ్య, బొమ్మకంటి నవీన్,కట్కమ్ కల్యాణ్, పారిపెల్లి శివ



ప్రసాద్, మోసారపు శ్రీకాంత్, కొయ్యేడి మహిపాల్, వాసం స్వామి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరించిన కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్. పాల్గొన్న వైస్ ఎంపీపీ తడుకల రాజిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు జాగిరి కుమారస్వామి, ఎంపీటీసీ ఖమ్మం స్వరూప వెంకటేశం, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, మధుసూదన్ రావు, రైతు సమితి అధ్యక్షులు పెరియాల రాజేశ్వరరావు, బిజెపి నాయకులు గుగ్గిళ్ళ శ్రీనివాస్, అధికారులు ఎంపీడీవో కుమారస్వామి, ఏఈఓ సురేష్ సూపర్డెంట్ ఆఫీస్ సిబ్బంది, కోప్షన్ అబ్దుల్ ఖదీర్







పెద్దపల్లిలో గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రణాళికా బోర్డ్ ఉపాధ్యక్షులు బోయినపెల్లి వినోద్ కుమార్

# మృతురాలు కుటుంబానికి సర్పంచ్ చేయూత

**రఘునాథపల్లి ఆగస్ట్ 15 ( ప్రజామంటలు):** రఘునాథ్ పల్లి మండలం రామరాయిని బంగ్లాకు చెందిన బక్క లచ్చవ్వ 90. వృద్ధురాలు



సోమవారం మృతి చెందడంతో మృతురాలు సభ్యులను పరామర్శించి సర్పంచి బక్క యాదగిరి యాదవ్ 5000 తక్షణ సాయం అందించారు. గ్రామంలో ఇప్పటివరకు ఎవరు చనిపోయిన కూడా తక్షణ సాయం కింద 5,000 ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారబోయిన మమత, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సాదం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్ లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో గల బురుజుపై జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న స్వతంత్ర సమరయోధుడు ఉమ్మడి వెన్నంపల్లి మాజీ సర్పంచ్ అబ్బిడి రాంరెడ్డి.




హుస్నాబాద్ న్యూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 75 వ స్వతంత్ర వేడుకలలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న జర్నలిస్టులు.



హుస్నాబాద్ పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా జరిగిన 75వ స్వాతంత్ర వేడుకలు



ఆజాదీకా అమృత్ మహోత్సవ్ , 75 ఏళ్ల స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని సుభాష్ నగర్ లో బిజెపి మీడియా సెల్ కన్వీనర్ కటకం లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర వేడుకలు

# రాజకీయ అవినీతి.. దేశానికి పట్టిన అతిపెద్ద చీడ!

దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా భారత 75వ స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మువన్నెల జెండా రెపరెపలాడింది. ఆకాశాన్ని ముదాడుతుందా అన్న రీతిలో త్రివర్ణ పతకాలు ఎగురవేశారు. ప్రజలంతా తమవంతుగా దేశభక్తిని చాటారు. నేతలు కూడా జెండాలు ఆవిష్కరించారు. ఊరేవాడా త్రివర్ణపతాకం ఎగిరింది. ప్రజలు ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొని ఐక్యతను చాటారు. మనమంతా ఒక్కటే అని చాటారు. ఇదే సందర్భంలో మనం మనదేశ పురోగతిపై మననం చేసుకోవాలి. నెహ్రూ నుంచి నేటి వరకు మన స్వతంత్ర భారతావనిలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. ఇప్పటికీ ఎదురవుతూనే ఉన్నాయి. ప్రధానంగా ఉగ్రవాదం, నిరుద్యోగం,మాదకద్రవ్యాల వాడకం పెచ్చుమీరాయి. ఉగ్రవాదులు విదేశీ గడ్డపై నుంచి సవాళ్లు విసురుతున్నారు. దేశ విభజనతో ప్రత్యేక దేశంగా ఏర్పడ్డ పాకిస్తాన్ తన కుత్సిత బుద్ధితే తన దేశంలో ఉగ్రవాద ఫ్యాక్టరీని పెట్టి సవాళ్లు విసరుతోంది. దీంతో ఎంతమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతు న్నారు. సరిహద్దుల రక్షణలో జవాన్లు అమరులవుతున్నారు. ఈ సవాళ్లను అధిగమించేలా ప్రజలను చైతన్యం చేసేలా పాలకులు సంకల్పం తీసుకోవాలి. ప్రధానంగా రాజకీయ అవినీతి ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా గుర్తించాలి. పాలకులు ప్రజాస్వామ్యాన్ని ప్రైవేట్ వ్యాపారంగా మార్చారు. ఇడి కేసులంటే వేధింపు లుగా చూపుతూ తమ డొల్లతనాన్ని చాటుకుంటున్నారు. విచారణలను రాజకీయ కక్షలుగా చూపుతున్నారు. ఇటీవల బెంగాల్లో మంత్రి పార్థాఛటర్జీ కేసు తీసుకుంటే అవినీతి ఎంతగా వేళ్లూనుకుందో గుర్తించాలి. నీతులు వల్లించే మమతా బెనర్జీ, శరద్ పవార్, కాంగ్రెస్ నేతల లాంటి వారు అవినీతికి కొమ్ముకాశారు. ఆకలి, దరిద్రం, మందుల కొరత, ఆహారాధాన్యాల ధరలు, ప్రజలను పట్టిపీడిస్తున్నా..పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా రాజకీయాలు నడుపుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలోని అసలైన శక్తిసామర్థ్యాలను గుర్తించ డంలో ప్రపంచానికి భారత్ తోడ్పాటును అందించి సత్తా చాటుతున్న వేళ దేశంలో ఉన్న సమస్యలను గుర్తించాలి. అణగారిన వర్గాలు, పేదలు, అవసరాల్లో ఉన్నవారి పట్ల దయార్థ్ర హృదయంతో ముందుకు సాగాల్సి ఉంది. ఈ దేశ సంపద ఏ కొందరిదో కాకుండా..అందరిదీ అన్న సంకల్పం చాటాలి. ఆర్థిక సంస్కరణలతోపాటు వినూత్న ప్రజా సంక్షేమ పథకాలతో దేశం ముందడుగు వేస్తోందని చెప్పుకుంటున్న పాలకుల అవి ఏ మేరకు ప్రజలకు మేలు చేస్తున్నాయో విశ్లేషంచుకోవాల్సి ఉంది. సమున్నతంగా ఎదుగు తున్న నూతన భారత్‌ను ప్రపంచం కీర్తిస్తోంది. దీనిని కాదనలేం. కానీ ఇదే సందర్భంలో దేశాన్ని పట్టి పీడుస్తున్న అనేకానేక సమస్యల పై పోరాటంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. కరోనా మహమ్మారి తర్వాత ఈ పరిణామం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. కరోనా సృష్టించిన విషవలయంలో చిక్కుకున్న ప్రజలు అనేకానేక సమస్యలతో సతమతమవుతున్నారు. పేదరికం, నిరక్షరాస్యత తాండవిస్తున్నది. ప్రజా స్వామ్యం వర్ధిల్లుతోంది... దినదిన ప్రవర్ధమానమవుతోంది... అని ప్రకటించుకోవడం కాదు.. ప్రజలు ఏ మేరకు దానిని పొందగలుగుతున్నారన్నదే ముఖ్యం. దేశ భద్రత, ప్రగతి, సౌభాగ్యం కోసం ప్రజలు సర్వశక్తులూ ధారపోస్తున్నారు. అయితే ప్రాంతీయ అసమానతలను తగ్గించడంతోపాటు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పాలకులు తీసుకుంటున్న చర్యలు అంతగా ప్రతిఫలించడం లేదు. కరోనా మహమ్మారిపై భారత్ సాగించిన పోరాటాన్ని ప్రపంచమంతా హర్షించింది. మానవ చరిత్రలోనే అతిపెద్ద టీకా కార్యక్రమాన్ని మనం చేపట్టాం. కరోనా టీకాలను దేశీయంగానే తయారు చేసుకున్నాం. టీకా డోసుల పంపిణీలో 200 కోట్ల మార్కును గత నెలలోనే దాటేశాం.




మహమ్మారిని నియంత్రించే విషయంలో అభివృద్ధి చెందిన కొన్ని దేశాల కంటే భారత్ గొప్ప విజయాలు సాధించింది. అలాగే వ్యాక్సిన్‌ను పేద దేశాలకు కూడా పంపిణీ చేశాం. కాదనలేం. కరోనాను తరిమికొట్టడంలో ఎవరికి వారు కృషి చేశారు. కొత్తగా ఎదురైన సవాళ్లను అధిగమించాం. ఇందుకు మన సైంటిస్టులు, డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, వ్యాక్సినేషన్‌లో పాల్గొన్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేయాలి. కరోనా వైరస్ ఎందరో జీవితాలను బలితీసుకుంది.ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీసింది. అలాగే మన ఆర్థిక వ్యవస్థ కూడా అతలాకుతలం అయ్యింది. ఈ సంక్షోభం వల్ల తలెత్తిన పరిణామాలతో ఎన్నో దేశాలు సతమతమయ్యాయి. భారత్ వేగంగా కోలుకొని అభివృద్ధి పథంలో ముందుకు సాగే ప్రయత్నాల్లో ఉంది. ప్రస్తుతం ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కూడా ఒకటిగా ఉందన్న కితాబులతో ఉప్పొంగి పోకుండా క్షేత్రస్థాయి పరిశీలనలతో ప్రజల సమస్య లను పరిష్కరించే సత్తా చూపాల్సిన బాధ్యత పాలకులదే. అప్పుడే మన మనుగడకు అర్థం కలుగుతుంది. మన దేశంలో స్టార్టప్ కంపెనీలు మంచి విజయం సాధిస్తున్నా.. యూనికార్న్ కంపెనీల సంఖ్య నానాటికీ పెరుగుతున్నా..ఉపాధి, ఉద్యోగ రంగాల్లో దారుణ పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఇది దేశాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద సమస్యగా చూడాలి. మన ఆర్థిక వ్యవస్థ బలపడడానికి స్టార్టప్ కంపెనీలు దోహదపడు తున్నాయని చెప్పుకుంటున్నా..ఉద్యోగ కల్పన మాత్రం కానరావడం లేదు. మనం సాధిస్తున్న అభివృద్ధి ఖచ్చింతంగా పేదలకు చేరాలి. అప్పుడే మనం అభివృద్ధి సాధించినట్లు చెప్పుకోవాలి. దీర్ఘకాలంలో ఉపయోగ పడేలా ఆర్థిక సంస్కరణలు చేపట్టాలి. విధాన నిర్ణయాలు అమలు చేయాలి. ఆర్థిక విజయం ప్రజల జీవితాలను సులభతరం చేసేలా ఉండాలి. పేదలకు సొంతిల్లు అనేది ఇంకా కలగానే మిగిలి పోయింది. స్వతంత్రగా ఇల్లు కట్టుకునే పరిస్తితి లేదు. పెరిగిన ధరలు సామాన్యులను, మధ్యతరగతి ప్రజల ను సొంతింటి కలకు దూరం చేస్తోంది.మనం స్వేచ్ఛగా జీవించేందుకు ఎంతోమంది మహనీయులు ఎన్నో త్యాగాలు చేశారు. వారిని స్మరించుకోవాల్సిన సందర్భం ఇది. వారి త్యాగాలను కేవలం కొందరే అనుభవిం చడం అభివృద్ది కాదు. ముఖ్యంగా మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నా..వారికి రక్షణ లేకుండా పోయింది. నిర్భయంగా వారు బజారులో తిరిగే పరిస్థితి లేదు. ఈ సమస్యలను ఆకళింపు చేసుకుని విధానాలు రూపొందించి చిత్తశుద్ధితో అమలు చేస్తూ పోతేనే మనం సమగ్రాభివృద్ధి సాధించగలం. మన భారత ప్రజాస్వామ్యం పరిఢవిల్లగలదు. పేదల ఈతిబాధలు తొలగిపోగలవు. ఇందుకోసం పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాల్సి ఉంది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# తెల్ల ఏనుగు

అనగనగా ఒక అడవిలో ఒక ఏనుగు ఉండేది. ఒకరోజు సరస్సులో ఈదుతున్న హంసలను, పొదల్లో అటుఇటు గెంతులేస్తున్న కుందేళ్ళను చూశాక ఆ ఏనుగుకు 'నేనెందుకు ఇంత నల్లగా ఉన్నాను. హంసలు, కుందేళ్ళు తెల్లగా, చూడటానికి ఎంతో అందంగా ఉన్నాయి. నా శరీరం కూడా తెల్లగా ఉంటే నేను కూడా వాటిలాగే అందంగా ఉండేదాన్నేమో!' అనే ఆలోచన కలిగింది.ఎలాగైనా తను కూడా తెల్లగా మారాలన్న కోరిక కలిగింది. కానీ ఎలా మారాలో దానికి తెలియలేదు. ఇక ఆ రోజు నుంచి ఏనుగు దిగులుతో ఆహారం తీసుకోవడం మానేసి చిక్కి శల్యమైపోయింది.

ఈ సంగతి ఏనుగు మిత్రుడైన నక్కకు తెలిసింది. స్నేహితుడి కోరిక తీర్చడానికి అది ఒక ఉపాయం ఆలోచించింది. అడవికి దగ్గరలో ఉన్న ఒక ఊరు నుంచి తెల్లరంగు డబ్బాలు తెప్పించింది. కోతులతో, ఎలుగుబంట్లతో చెప్పి ఏనుగు శరీరం నిండా తెల్లరంగు వేయించింది. నల్లగా ఉన్నది కాస్తా తెల్లగా మారిపోయింది. ఆ విధంగా తన కోరిక తీరడంతో ఏనుగుకు ఎంతో సంతోషం కలిగింది. తెల్లటి తన శరీరాన్ని చూసుకుని మురిసిపోయింది.

కొన్నిరోజుల తరువాత ఆ అడవిలో తెల్ల ఏనుగు ఉందన్న వార్త ఆ దేశపు రాజుకు తెలిసింది. ఎలాగైనా ఆ ఏనుగును బంధించి తీసుకురమ్మని కొంతమంది భటులను పంపాడు. రాజభటులు గుంపులుగుంపులుగా వచ్చి ఆ అడవంతా జల్లెడపట్టి వెతకసాగారు. వారి రాకతో ఆ అడవి వాతావరణమంతా అతలాకుతలం అయిపోయింది. అంతవరకు ఏ భయం లేకుండా స్వేచ్ఛగా సంచరించే జంతువులు, పక్షులు ప్రాణభయంతో పరుగులు పెట్టాయి. చివరకు తెల్లగా మారిన ఆ ఏనుగును రాజభటులు పట్టుకోగలిగారు. ఏనుగును నలువైపులా చుట్టుముట్టి



తాళ్ళతో కట్టి లాక్కుపోసాగారు భటులు. ఇంతలో వర్షం మొదలయ్యింది. చూస్తుండాగానే వర్షం పెద్దదై కుండపోతగా కురవసాగింది. ఆ వర్షపు నీటికి ఏనుగు ఒంటి మీద ఉన్న తెల్లరంగు కాస్తా కరిగిపోయి దాని అసలు రంగు బయటపడింది. నల్ల ఏనుగును చూసి రాజభటులు ముందు అవాక్కయ్యి తరువాత దాన్ని వదిలి వెళ్ళిపోయారు. ఆ విధంగా ప్రాణాలతో బయటపడ్డ ఏనుగుకు బుద్ధి వచ్చింది. ఉన్న దానితో సంతృప్తి చెందాలే కాని, లేని దాని గురించి బాధపడకూడదని నిర్ణయించుకుంది. తన తప్పు తెలుసుకుని గట్టిగా లెంపలు వేసుకుంది.

–కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి
9441561655

# ధర్మపురి వాసికి అరుదైన గౌరవం

## మేజర్ చిన్మయ్ శాస్త్రికి ఆర్మీ కమెండేషన్ అవార్డు

ధర్మపురి క్షేత్రానికి చెందిన మేజర్ చిన్మయ్ గోపాల్ శాస్త్రికి ప్రతిష్టాత్మక ఆర్మీ కమెండేషన్ అవార్డు లభించింది. ఆర్మీ మేజర్ గా అసమాన సేవలు అందిస్తున్న చిన్మయ్ శాస్త్రి 75 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆజాదీ కా అమఅత్ మహోత్సవ్ నేపథ్యంలో అత్యంత ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ ఆఫ్ చైనా మనదేశ భూభాగాన్ని ఆక్రమించేందుకు చేస్తున్న నీచమైన చర్యలను అడ్డుకోవడంలో వారి చర్యలకు వ్యతిరేకంగా ధైర్యం, సాహసం ప్రదర్శించినందుకు గాను చిన్మయ్ గోపాల్ శాస్త్రి చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ కమెండేషన్ అవార్డుకు ఎంపికయ్యారు.

బాల్యం నుండీ చదువులో ముందుండి, చేసిన ప్రతి ఉద్యోగంలోనూ ప్రత్యేక గుర్తింపు నందుకున్న ధర్మపురి క్షేత్ర కుటుంబ నేపథ్యం కలిగిన వొజ్జల చిన్మయ్ గోపాల్ శాస్త్రి ఉద్యోగాలలో రాణించాలనే తండ్రి కోరికను కాదని, దేశానికి సేవ చేయాలన్నదే తన జీవిత ధ్యేయమని చెప్పి, ఒప్పించి, తన లక్ష్యాన్ని సాధించాడు. చేతి కందిన కొడుకు సైన్యంలో చేరతానని తెగేసి చెప్పి, లక్ష్య సాధనలో తనను ఆశీర్వదించాలని ఆ కుమారుడు చేసిన విన్నపానికి తల్లిదండ్రులు తలగ్గక తప్పలేదు...జగిత్యాల జిల్లాలోని పుణ్యక్షేత్రమైన ధర్మపురికి చెందిన డాక్టర్ గోపాల కఅష్ణమూర్తి ఒజ్జల శాస్త్రి (డాక్టర్ గోపాల్ కే.వి.శాస్త్రి) 25ఏళ్ళుగా టాటా కన్సల్టెన్సీ సర్వీస్ లో పని చేసి, గోల్డ్ మెడలిస్టుగా, ఎకనమిస్టుగా, లెక్చరర్, ట్రెయినర్, లీగల్ ఎడ్వైజర్, సోషల్ వర్క ర్ ముంబైలో పేరెన్నిగ గని, పలు సంస్థల వ్యవస్థాపకులుగా, భారత రాష్ట్రపతి, యూఎస్ ప్రెసిడెంట్, టాంజానియా, ఆస్ట్రేలియా, జపాన్, యూఏఇ కింగ్ తదితరుల ద్వారా పలు అవార్డులు పొంది లబ్ధప్రతిష్టులైనారు. సామాజిక సేవలోనూ సాటిలేని మేటిగా నిలిచారు. తన లాగే తన ఏకైక కుమారుడు చిన్మయ్ గోపాల్ శాస్త్రి కూడా ఉత్తమ ప్రతిభుడై, రాణించాలని ఆకాంక్షించారు. తదనుగుణంగా చిన్మయ్ పదో తరగతిలో 90%కు పైగా మార్కులు సాధించాడు. బిఇ ఎలక్ట్రానిక్స్ లో మహారాష్ట్రలో పేరెన్నికగన్న ఎంఐటి పుణేలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడైనాడు. 24ఏళ్ళ చిన్మయ్, విప్రో కంపెనీలో ఎలక్ట్రానిక్ ఇంజనీర్ గా 3ఏళ్ళు పని చేసి, టిసిఎస్ ఇంటెల్ (యూఎస్ఏ)కు ఎంపికై, పని చేసినా తన లక్ష్యం, గమ్యం అవి కావని, కంపెనీలకోసం కాకుండా, దేశంకోసం పని చేయాలనే దఅఢ సంకల్పంతోసైన్యంలో చేరడానికే కఅతనిశ్చయుడైనాడు. తల్లిదండ్రులను ఒప్పించి, 2017 జనవరిలో జరిగిన పోటీ పరీక్షలలో లక్షమంది హాజరైనా, ఎంపికైన 400 మందిలో తానూ ఒకడై పట్టుదలను, ఆత్మవిశ్వాసాన్ని నిరూపించాడు.

మొక్కవోని విశ్వాసంతో, చెన్నైలోని సైనిక అధికా రుల శిక్షణ అకాడమీ పాసింగ్ ఔట్ పరేడ్ లెఫ్టి నెంట్ అయిన ఒకే ఒకడుగా నిలిచాడు చిన్మయ్. ప్రపంచంలోనే అత్యంత క్లిష్టతరమైన సైనిక శిక్షణా శిబిరాలలో భారతీయ శిక్షణా శిబిరం ఒకటి. ఏడాది పాటు కొనసాగిన శిక్షణలో కేవలం 7గురు మాత్రమే సీక్యూఎంఎస్ (కంపనీ క్వార్టర్ మాస్టర్ సర్జంట్)కు ఎంపిక కాగా, చిన్మయ్ ఎంపికై సత్తా చాటాడు... సైనికాధికారిగా...





ధర్మపురికి చెందిన చిన్మయ్, తన తండ్రి వఅత్తిధర్మం దఅష్ట్యా ముంబాయికి వెళ్ళి, అక్కడే చదువుకున్నా, ధర్మపురితో సంబంధ, బాంధవ్యాలను వీడ లేదు. జగిత్యాల ప్రాంతం నుండి ప్రప్రథమంగా, చిన్మయ్ సైనికాధికారిగా ఎంపికై, జమ్ము కాశ్మీర్ లో సైనికాధికారిగా విధులలో చేరడానికి సిద్ధం కాగా, సైన్యంలో చేరడమంటే ఎంత కఠినమో తెలిసిందే, మొదట్లో ఆర్మీ మనకు తగదన్నారు తల్లిదండ్రులు. ఇప్పటికీ మంచి ఉద్యోగంలోనే ఉన్నాడు, నిరంతర ప్రాణాపాయం తో కూడిన ఆర్మీ ఉద్యోగం వద్దన్నారు కన్నవారు, బంధువులు. అయితే చిన్మయ్ అందరినీ మెప్పించి, ఒప్పించి, ఆర్మీ ఉద్యోగం లో చేరాడు. వెంటనే విజయం సాధించి, కమిషన్డ్ ఆఫీసర్ గా అసమాన ప్రతిభ కనబరిచి ఎంపికై తానేమిటో నిరూపించాడు. ఇక ప్రస్తుతం అసమానమైన ధైర్యాన్ని ప్రదర్శించడం ద్వారా మేజర్ చిన్మయ్ గోపాల్ శాస్త్రి, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ కమెండేషన్ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా మేజర్ చిన్మయ్ గోపాల్ శాస్త్రి తండ్రి గోపాల్ శాస్త్రి మాట్లాడుతూ, ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దయతో, మన భారత మాత ఆశీర్వాదంతో, శ్రేయోభిలాషుల అభిమానంతో, ఆర్మీ ఉన్నతాధికారుల ప్రోత్సాహంతో తన కుమారుడు మొక్కవోని దీక్షతో ధైర్య సాహసాలు ప్రదర్శించి ఇలాంటి ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న సందర్భం జీవితంలో మరిచి పోలేనిదని, తమకు గర్వంగా, గౌరవంగా ఉందన్నారు. దేశమాత గౌరవం కోసం, మిలిటరీ కార్యకలాపాలలో , అఖండమైన ధైర్యం, నిర్భయత్వం చూపించి, అధిక ఒత్తిడిలో స్థిరమైన మనస్సుతో భవిష్యత్తులో మరింత విశిష్ట సేవ అందించాలని, అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులలో పనిచేస్తున్నందున, తన తనయునికి దీర్ఘాయువు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నా నన్నారు. అలాగే చిన్మయ్ దేశానికి సేవ చేయడంలో శ్రేయోభిలాషుల ప్రార్థనలు, ఆశీర్వాదాలు శుభాకాంక్షలు అవసరం అన్నారు.తెలంగాణ ప్రాంతం నుండి అరుదైన భారతీయ ఆర్మీ అధికారిగా విధులు నిర్వర్తిస్తూ, ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న సందర్భంగా మేజర్ చిన్మయ్ గోపాల్ శాస్త్రిని పలువురు అభినందిస్తున్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# గ్రామాల్లో ప్రజా చైతన్యంతో పారిశుద్ధ్యం

## పల్లెల్లో శ్రమదానాలతో పాటు పారిశుధ్య పనులు

### మారుతున్న గ్రామాల స్వరూపాలు

హైదరాబాద్,ఆగస్ట్15 : పంచాయితీల్లో పచ్చదనం పారిశుద్యం కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలన్న లక్ష్యం మేరకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా కార్యక్రమం మొదలయ్యింది. ఇప్పటికే ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో గ్రామల్లో పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. దీంతో పల్లెల్లో పరిశుద్యానికి ప్రాధాన్యం వచ్చింది. పారిశుద్యం, పచ్చదనం, తాగునీరు అందరి హక్కుగా ఉండాలని ముఖ్యమంత్రి సంకల్పం నెరవేరబోతుంది. ప్రతీ పల్లె పచ్చగా ఉండేందుకు ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేస్తున్నారు. పల్లె పట్టణ ప్రగతి కార్యక్రమాలతో మార్పు కనిపిస్తోంది. ప్రతీ పల్లె పచ్చగా పారిశుధ్య లోపం లేకుండా ఉండాలని అందరికీ కనీస మౌలిక



సదుపాయాలు అందాలని ప్రభుత్వ ఆలోచన కార్యరూపం దాలుస్తోంది. ఇందుకు గానూ అధికారుల సంకల్పం తోడయ్యింది. గ్రామసర్పంచ్‌లకు మార్గనిర్దేశనం చేశారు. దీంతో గ్రామాల్లో శ్రమదానాలు చేపట్టారు. ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. దీంతో కొత్త పాత పంచాయతీల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. మంత్రి ఆదేశాలు రావడంతో పల్లెల్లో శ్రమదానాలకు యువత ముందుకు వచ్చింది. పలు గ్రామాల్లో అధికారులు కూడా ఇందులో పాల్గొంటున్నారు. ఇక నుంచి పచ్చగా ఉండాలని పారిశుధ్యం మెరుగుపడేలా అధికారులు ప్రత్యేక కృషి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేస్తున్నది. నిత్యం పారిశుధ్యం పనులు చేసే కార్మికులు ఏనాటి నుండో చాలి చాలని జీతాలతో గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న వారి జీవితాల్లో మార్పులు తీసుకు రావడంతో పాటు వారి వేతనాలు పెంచే కార్యక్రమం చేపట్టింది. గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యమివ్వాలనే ఉద్దేశంతో పారిశుధ్య కార్మికులను ప్రతీ గ్రామపంచాయతీలో ఉండాలని నిర్ణయించారు. దీంతో జిల్లాలో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు కూడా పారిశుధ్యకార్మికులను నియమించుకునే అవకాశలున్నాయి. జిల్లాలో ఇప్పటికే మేజర్ గ్రామపంచాయతీల్లో 900మందికి పైగా పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరు కేవలం మేజర్ గ్రామ పంచాయతీలో ఉండగా, తాజాగా నియమించే పారిశుధ్య కార్మికులు ఇక నుంచి అన్ని గ్రామ పంచాయతీల్లో ఉండనున్నారు. అన్ని పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులు ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఇందుకు అవసరమైన నిధులు కేటాయించాలని ప్రభుత్వం ఇటీవల తాజాగా నిర్ణయం తీసుకుంది. ప్రత్యేక అధికారులకు ఈ బాధ్యతలను అప్పగించనున్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారులే సుప్రీంగా వారికి నిర్ణయాధికారాలు ఇవ్వనున్నారు. ప్రతీ పల్లె చక్కటి వాతావరణంలో ఉండాలని, తాగునీరు, పచ్చదనం, పారిశుధ్యం అందరి హక్కుగా ఉండాలని నిర్ణయించారు. గ్రామాల్లో పారిశుధ్యం పనులు మెరుగు పడేందుకు పారిశుధ్య కార్మికులను నియమించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేసింది. గ్రామంలో మొక్కలు పెంచేలా గ్రామస్తుల్లో అవగాహన కల్పించారు.

# కొనసాగుతున్న కృష్ణమ్మ, గోదారి పరవళ్లు

## ప్రకాశం బ్యారేజి వద్ద కొనసాగుతున్న వరద

విజయవాడ,ఆగస్ట్15 :

ఎగువన కురుస్తున్న వర్షాల వల్ల కృష్ణమ్మ, గోదారి పరవళ్లు కొనసాగుతు న్నాయి. గోదావరి వరద మెల్లగా తగ్గుతోంది. ధవళేశ్వరం బ్యారేజీ, భద్రాచలం వద్ద కూడా రెండో ప్రమాద హెచ్చరికలు కొనసాగుతున్నాయి. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 14.8 అడుగుల నీటిమట్టం ఉంది. బ్యారేజీ నుంచి సముద్రంలోకి 14,44,414 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కృష్ణానదిలోనూ వరద కొనసాగుతోంది. జూరాల, సుంకేశుల నుంచి 3,78,483 క్యూసెక్కుల వరద శ్రీశైలం డ్యాంలోకి వస్తోంది. అవుట్‌ఫ్లో 3,79,842 క్యూసెక్కులు ఉంది. నాగార్జునసాగర్‌కు 3,13,379 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. నాగార్జునసాగర్ నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 297.14 టీఎంసీల నీరు నిల్వ ఉంది. నీటిమట్టం 584.90 అడుగులకు చేరింది. నాగార్జునసాగర్ 26 గేట్లు ఎత్తారు. దీంతోపాటు కాలువలు, విద్యుత్ ఉత్పత్తి సహా మొత్తం 3,13,379 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. ప్రకాశం బ్యారేజీకి 3,37,469 క్యూసెక్కులు వస్తోంది. బ్యారేజీ 50 గేట్లు ఎత్తి 3.22 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదులుతున్నారు. దీంతో విజయవాడ ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణమ్మ పరవళ్లు తొక్కు తోంది. రాష్ట్రంలోను, పొరుగు రాష్ట్రమైన తెలంగాణలోను విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో గత వారం నుంచి కృష్ణానదికి వరద నీరు రావడం మొదలైంది. అయితే మళ్లీ వానలు తగ్గుముఖం పట్టకపోవడంతో ఇప్పుడు నీటిరాక నిలకడగా ఉంది. దీంతో ప్రకాశం బ్యారేజి గేట్లను కొన్ని మూసేశారు. పులిచింతల ప్రాజెక్టుకు దిగువనున్న మునేరు, కట్టలేరు, వైరా, మదిర, పాలేరు, కట్టలవాగుల నుంచి వరద నీరు పోటెత్తడంతో నీటిని బ్యారేజీ గేట్లు ఎత్తివేసి కిందికి వదిలారు. నగర వాసులు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చి నవారు సెల్ఫీలు తీసుకున్నారు. నిండుకుండలా మారిన కృష్ణవేణమ్మను చూసి పరవశించారు. బ్యారేజీ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును కొనసాగిస్తున్నారు.

ప్రకాశం బ్యారేజి నుంచి సముద్రంలోకి విడుదల చేసే నీటి పరిమాణాన్ని మరింత పెంచారు. పులిచింతల నుంచి ఇన్‌ఫ్లో పెరగడమే ఇందుకు కారణం. ప్రస్తుతానికి నది వెంబడి ఉన్న గ్రామాలకు పెద్దగా ఇబ్బందులు లేవు. కానీ.. ఇంకా ముప్పు సమస్య వీడలేదు. వరద పెరిగితే ముంపు ఇబ్బందులు, ప్రాణ నష్టం సంభవిస్తాయని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వరద నీటితో పాటు పరివాహక ప్రాంతాల నుంచి వస్తున్న నీటితో కలుపుకుని బ్యారేజికినీటి ప్రవాహం వస్తోంది. దీంతో పూర్తి స్థాయిలో నింపి, మిగిలిన నీటిని కాలువలకు, సముద్రంలోకి వదులుతున్నారు.

దేశ స్వాతంత్ర్య సముపార్జనలో

# కాంగ్రెస్సే కీలకం

మొదటిపేజీ తరువాయి..

అంబేద్కర్, నెహ్రూ లాంటి వాళ్ళు ఎంతో మంది ఉద్యమాల ఫలితమే నేటి స్వాతంత్ర్యం అన్నారు. పోరాట ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యంతో ఒకవైపు ఆనందం. మరోవైపు దేశ విభజన విషాదం.. మత కల్లోలాలు వచ్చాయన్నారు. దేశ విభజన నేపథ్యంలో భారత్ తొలి ప్రధానిగా నెహ్రూ దేశాన్ని ముందుకు తీసుకుపోవడంలో తన దూర దృష్టి, విజ్ఞానంతో ఎంతో కృషి చేశారని రేవంత్ రెడ్డి కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో 140 కోట్ల ప్రజలు 75 ఏళ్ల నుంచి హక్కులు, బాధ్యతలతో దేశంలో స్వేచ్ఛగా జీవిస్తున్నారన్నారు. భిన్నత్వంలో ఏకత్వం, మత సామరస్యం, అభివృద్ధి, నైపుణ్యంతో దేశాన్ని శక్తి వంచన లేకుండా నెహ్రూ దేశాన్ని ముందుకు నడిపారన్నారు. దేశం కోసం మహాత్మాగాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు ప్రాణ త్యాగాలు చేశారన్నారు. దేశాన్ని కడు పేదరికం నుంచి నేడు ప్రపంచంలో ఒక శక్తి వంతమైన దేశంగా నిర్మించడంలో కాంగ్రెస్ ప్రధాన మంత్రులు చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. దేశంలో ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించి ప్రజలను ఆత్మగౌరవంతో బ్రతికేలా తీర్చిదిద్దిన ఘనత వారిదేనన్నారు. అలాగే 60 ఏళ్లుగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటాన్ని గుర్తించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీదేనన్నారు. కానీ నేడు మతతత్వ శక్తులు దేశంలో చిచ్చు పెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందని విమర్శించారు. ఎన్నో పోరాటాలు, ఎంతో శ్రమకు ఓర్చి నిర్మించిన ఈ దేశంలో మళ్ళీ విభజించి లబ్ది పొందే చర్యలను మనం ప్రతిఘటించాలని పిలుపిచ్చారు. సోనియా. రాహుల్ గాంధీ నాయకత్వంలో పటిష్టమైన పోరాటంతో పనిచేయాలని కోరుకుంటున్నానని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయింపులకు తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ ప్రయోగశాలగా మార్చారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. మునుగోడులో సర్పంచ్, ఎంపీటీసీలను అధికార పార్టీ కొనుగోలు చేస్తోందని ధ్వజమెత్తారు. ఈ మేరకు రేవంత్ వీడియో విడుదల చేశారు. తాను ఇప్పటికే మునుగోడులో పర్యటించాల్సి ఉన్నా.. కొవిడ్ కారణంగా రాలేకపోయానని రేవంత్ పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీ నుంచి మునుగోడులోనే ఉంటానని వెల్లడించారు. "కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ పార్టీ వీడొద్దు. ఎనిమిదేళ్లు కొట్లాడిన నాయకులు.. ఒక ఏడాది ఓపిక పడితే కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుంది. మునుగోడు ఉపఎన్నిక అనేది తెలంగాణ భవిష్యత్ కాబోతుంది. తెరాస, భాజపాకు బుద్ధి చెప్పాల్సిన సమయమిది. ఇలాంటి సమయంలో పార్టీ మారి చరిత్ర హీనులుగా ఎవరూ మిగిలిపోవద్దు" అని కార్యకర్తలకు రేవంత్ సూచించారు.

## ప్రగతి భవన్‌లో జెండా ఆవిష్కరించిన సీఎం కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

అక్కడ అమర జవానుల స్మృతి చిహ్నం వద్ద కేసీఆర్ నివాళులర్పించారు. స్వతంత్ర భారత స్వర్ణోత్సవ వేళ.. భారత స్వాతంత్ర్యోద్యమ అమర వీరుల త్యాగాలను కేసీఆర్ స్మరించుకున్నారు. దేశవ్యాప్తంగా పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అసెంబ్లీలో జాతీయ జెండాను స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. అలాగే శాసన మండలిలో త్రివర్ణ పతాకాన్ని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఎగుర వేశారు. అంతకుముందు అసెంబ్లీ ఆవరణలో మహాత్మాగాంధీతో పాటు




అంబేద్కర్ విగ్రహానికి నేతలు నివాళులర్పించారు. స్వాతంత్ర వేడుకల్లో భాగంగా పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి. కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. దేశ ప్రజలందరికీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 70 ఏండ్లలో సాధించని అభివృద్ధిని ఏనిమిదేండ్లలో తెలంగాణ సాధించిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో 75వ స్వాతంత్య దినోత్సవ వజ్రోత్సవాల వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో వ్యవసాయం పండుగగా మారిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రైతులకు రైతు బంధు, బీమా ఇస్తున్నాం.సిద్దిపేట జిల్లాలో ఐదు వేల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టామన్నారు. నంగునూర్ మండలం రూ.300 కోట్లతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. సిద్దిపేట జిల్లా ప్రాజెక్ట్ ల ఖిల్లాగా మారిందన్నారు. కరువు నుండి కల్పతురువు జిల్లాగా మార్చుకున్నామన్నారు. కాళేశ్వరం నీళ్లు రావడంతో, రైతులకు కన్నీళ్లు పోయాయి. నాటి భగీరథుడే.. నేటి చంద్రశేఖరుడు అన్నారు. పేదలకు కార్పొరేట్ హాస్పిటల్స్ మాదిరిగానే, ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా దళితుల ప్రగతికి దళిత బంధు ఇస్తున్నాం. నిరుపేదలకు నిలువెత్తు నిదర్శం డబుల్ బెడ్రూం ఇండ్లు అని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీస్ కమిషనర్ శ్వేత, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో తెలంగాణ ప్రభుత్వం స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నది. ఈ నెల 8న వేడుకలు ప్రారంభం కాగా.. 22 వరకు కొనసాగనున్నాయి. వజ్రోత్సవాల్లో రోజుకో కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా.. ఈ నెల 16న సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం జరుగనున్నది. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 11.30గంటలకు రాష్ట్రవ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ ఆబిడ్స్ జీపీవో సర్కిల్‌లో జరిగే జాతీయ గీతాలాపనలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పాల్గొనున్నారు. ఈ మేరకు ఆబిడ్స్, నెక్లెస్ రోడ్డు వద్ద ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సామూహిక జాతీయ గీతాలాపనలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కోరారు. ప్రభుత్వ ఆఫీసులు, ప్రైవేట్ ఆఫీసులు, సంస్థలు, బ్యాంకులు, విద్యా సంస్థలు, మాల్స్, సినిమా థియేటర్లు ఇలా ప్రతిచోటా ఎక్కడివారక్కడ సామూహిక జాతీయ గీతాన్ని ఆలపించాలని కోరారు.

## ఎవరికి ఉపయోగపడనున్నాయి ఈ ఉపఎన్నికలు ?

మొదటిపేజీ తరువాయి..

బాగోగులను, ఆ ప్రాంత అభివఅద్ధిపై దఅష్టిపెట్టి, వివరణలు, విమర్శలు, విశ్లేషణల రూపంలో కుప్పలు తెప్పలుగా అందిస్తున్నారు. ప్రజల సంగతి ఎలా ఉన్నా, ఇలాంటి వలస జీవులకు ఇదొక పండగ కాలం. ఉప ఎన్నికలు మరో ఆరునెలల సమయంలో ఎప్పుడైనా రావచ్చు. ముఖ్యంగా, ఈ సంవత్సరాఖరున జరగబోయే గుజరాత్ ఎన్నికలతో పాటుగా దేశంలోని ఖాళీ స్థానాలకు ఉపఎన్నికలు జరగవచ్చని అందరూ అనుకొంటున్నారు. అంటే మరో అయిదారునెలలు రాజకీయ విశ్లేషకులకు, సామాజిక మాధ్యమాలకు, స్థానిక రాజకీయ నిరుద్యోగులకు, ఇదొక మంచి అవకాశం.

నిన్నటి వరకు అధికార పారీని అంటిపెట్టుకొని ఉన్నవారు ఈనాడు మళ్ళీ కొత్తగా అసమ్మతి రాగం అందుకొని, ఎంతో కొంత లాభపడాలని చూసేవారుంటారు. అలాగే ప్రతిపక్ష పార్టీలలో కూడా ఎవరివైపు ఈ నాలుగు రోజులు తిరిగితే ఎంత లాభం అని ఆశించి, ఆలోచించి, బెట్టు చేయాలని చూసేవారు ఉన్నారు. ముందుగా ప్రతిపక్షం వైపు ఉన్నట్లు కనబడితే, ఆ తరువాత అధికార్ అపక్షం కానీ, బాగా డబ్బు ఖర్చు పెట్టగల ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఐనా, పిలిచి తమ కోరికలు తీర్చకపోటాడా, ఎంతో కొంత లాభం జరగక పోతదా అని చూసే వారి సంఖ ఆకూడా తక్కువేమీ కాదు. అన్నీ పార్టీలకు వేల సంఖ్యలో పార్టీలో క్రియాశీల సభ్యౌ ఉంటారు. ఉన్నట్లు లెక్కల్లో చూపారు కూడా. వాళ్ళంతా నిజంగా అయిప్పుడు పార్టీ ఆశయాలకు కట్టుబడి పని చేస్తారా అంటే, వారికి పలికే ధరను బట్టి ఉంటుంది కానీ మర్ అంశం ఇక్కడ ప్రాధాన్యత సంతరించుకోదు.

హుజూరాబాద్ ఎన్నికలే కొనుగోలుకు గీటురాయా ?

మొన్నటి హుజూరాబాద్ ఉపఎన్నికల్లో అధికార పార్టీ గత 8,10 సంవత్సరాలుగా ఉన్న వారు సైతం బెట్టు చేసి, రాజకీయ మార్కెట్లో తమ నాయకత్వ విలువను వేలం వేసి మరీ తెలుసుకొనే ప్రయత్నం చేశారు. ఈ వేలం పాటలో చాలా మంది చోటామోటా నాయకులు బాగానే ధర పలికారు. ఉదయం ఒక పార్టీ ప్రచారంలో, మధ్యాహ్నం మరొక పారీలో ఉంది, చివరకు చీకటిపడే సరికి మరో పార్టీలో మందుకనో, విందుకనో చేరిపోయిన వారి సంఖ్య కూడా తక్కువేమీ కాదని, అక్కడ పనిచేసిన రాజకీయనాయకులతో పాటు పాత్రికేయులు, విశ్లేషకులు చెప్పుకొచ్చారు.

ఇప్పుడు కూడా మునుగోడు లో బిజేపి తరపున మొన్నటివరకు శాసన సభ్యునిగా ఉన్న కోమటి రెడ్డి రాజగోపాల రెడ్డి పోటీచేయడం ఖాయం. అతను బాగా డబ్బున్న అభ్యర్థి. అలాగే ఈ స్థానంలో గెలిచి, తమ పట్టు నిలుపుకోవాలనే పట్టుదలతో ఉన్న బిజేపి కూడా డబ్బును వెదజల్లడానికి వెనుకాడదని అందరికీ తెలుసు. ఇక అధికార పార్టీ గురించి అందరూ హుజూరాబాద్ ఎన్నికల సమయంలో వారు చేసిన హడావిడిని, ఖరుచును, ప్రచారాన్ని నెమరువేసుకొంటూ, ఇక్కడ ఎంతమేర ఖర్చు చేస్తారు, ఎంతకూ ఎవరిని కొంటారని అంచనాలు వేసుకొంటున్నారు.

ఇక కాంగ్రెస్ పార్టీ తమలోని విభేదాలను ప్రక్కన పెట్టి సమన్వయంతో ముందుకు పోవాల్సిన కష్ట సమయంలో కూడా, విమర్శలు, ప్రతివిమర్శలు, తిట్లు,దీవెనలు, క్షమాపనలు, రాజీ మంత్రాలతో కాలం వెళ్లదీస్తుంది. అధికార పార్టీకి కానీ, కాంగ్రెస్ పార్టీకి కానీ అభ్యర్థుల విషయంలో ఎలాంటి తడబాటు లేకుండా, మంచి అభ్యర్థులే ఉన్నారు. కానీ కప్పల తక్కెడులాంటి రాజకీయ క్రీడలో, తాము గెలవడం కంటే, ఇతరులను ఎలా ఓడించాలనే వారి సంఖ్య ఎక్కువ వుండడం, నిజాయితీకన్నా, "గాలి ఉన్నపుడే తూర్పారబట్టుకోవాలనే" సామెతలా, అందరూ ఎవరి శక్తి మేర వారు శకుని, శిఖండి పాత్రలలో ప్రవేశించి, తమ నటనా చాతుర్యాన్ని చూపుతున్నారు.

కొంతమంది చోటామోటా నాయకులు తమకు తెలిసిన సామాజిక మాధ్యమాల వారితో కలిసి తమ ప్రతిభను, ప్రజాబలాన్ని చూపోకొంటూ, ఏ పార్టీ తమకేబీఊ ఎక్కువ "ధర" నిర్ణయిస్తుందా అని ఎదిరు చూస్తున్నారు. స్వంత ప్రాభవాన్ని గ్రామంలో నుండి మండల స్థాయికి, మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి తీసుకెళ్లడానికి, పదరానిపాట్లు పడుతున్నారు. నిన్నటి వరకు ఎవరో తెలియని వారు కూడా ఇప్పుడు, ఆయా పార్టీల ఆఫీసుల ముందు, ప్రభుత్వంలో ఉన్న అధినేతల ఇళ్ల ముందు తళుక్కున మెరిసి, అలా మాయం అవుతున్నారు. ఇదంతా దేనికొరకో అందరికి తెలిసిందే.

ప్రజలకు మేలు చేయలేని ఈ ప్రతినిధులు ఎందుకు ?

ఎన్నికలు రావడం, ఎవరో ఒకరే గెలవడం సహజమే. అదంతా జరిగిపోతుంది. కానీ ఆ ప్రాంత ప్రజలకు ఒరిగే మేలు ఏమిటా అని ఆలోచించే వారు ఉండరు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఉక్రెన్ యుద్ధం, బీహార్, మహారాష్ట్ర లలోని రాజకీయ మార్పులు, శ్రీలంకలోని ఆర్థిక పరిస్థితులను సమస్యలుగా చూపి, వోట్లు అడుగవచ్చు కానీ, గత 75 సంవత్సరాలలో ఈ ప్రాంతం అభివఅద్ధి చెందకపోవడానికి, కనీస మౌలిక సదుపాయాల కల్పనలో, ఇక్కడి ప్రజా ప్రతింధులు ఎందుకు విఫలం అయ్యారో ఎవ్వరూ పట్టించుకోరు. హైదరాబాద్ నగరానికి 100 కిలోమీటర్ల దూరం కూడా లేని నియోజక వర్గ సరిహద్దు నుండి, అటు జిల్లా కేంద్రానికి 20 కిలో మీటర్ల దూయర్శో ఉన్న నియోజకవర్గ కేంద్రానికి సరయిన రవాణా సౌకర్యం కూడా లేకపోవడ గురించి ఎందుకు ఆలోచించారో ఆ ప్రాంత వోటర్లకే తెలియాలి. తాగునీరు, వ్యసయా నీరు దొరకకపోయినా, మందు, సారా మాత్రం అనుకున్నంతా దొరికే ఈ నియోజకవర్గంలో ప్రజల ఆశలు తీరేదెన్నడో? ఆ భగవంతునికి కూడా తెలియక పోవచ్చు. వచె అయిదారునెలలపాటు మాత్రం ఈ నియోజకవర్గంలోని దాదాపు అన్నీ గ్రామాలను మనం అన్నిరకాల మీడియాలో చూసే భాగ్యం కలుగుతుంది. అక్కడి ఔత్సాహికులు, తమకు తోచిన వ్యాఖ్యలను కేమరాల ముందు వల్లించవచ్చు. అది కూడా ఎవరి నుండి తమకు ఎంతో కొంత మొత్తం ఏదో రూపంలో, ద్రవ,ఘనా, ద్రవ్య రూపాలలో అందితేనే అనే విషయం మరిచిపోకూడదు. చూద్దాం, అక్కడి ప్రజలు ఎలా స్పందిస్తారో. ఎవరు గెలిచినా, ప్రజాస్వామ్యం గెలిచిందని ఒకరు, ధనస్వామ్యం గెలిచిందని మరొకరు వ్యాఖ్యాన్నించడం పరిపాటే. చివరికి ప్రజాస్వామ్యం నగుబాటు కాక తప్పదేమో?

## బండి సంజయ్ యాత్రలో ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి..

ఏం చేస్తున్నా డంటూ బండి సంజయ్ సీరియస్ అయ్యారు. ఇంటెలిజెన్స్ వాళ్ళకు తమ పాదయాత్ర గురించి తెలుసు కదా... పోలీసులు ఎందుకిలా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. దమ్ముంటే సీఎం కేసీఆర్ రాష్ట్రంలో పాదయాత్ర చేయాలని బండి సంజయ్ ఈ మేరకు ముఖ్యమంత్రికి సవాల్ విసిరారు. ఈ క్రమంలోనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళనకారులను చెదర గొట్టారు. జనగామ జిల్లా దేవరుప్పలలో జరిపిన టీఆర్ఎస్ గూండాల దాడిలో పలువురు బీజేపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆజాదీ కా అమృత్



మహోత్సవ్ లో రాళ్లు విసిరినా.. పోలీసులు చూసీ చూడనట్టు వ్యవహరించడంతో పోలీస్ కమిషనర్ తీరుపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యకర్తలపైనే పోలీసులు లాఠీఛార్జ్ చేశారన్న ఆయన... లా అండ్ ఆర్డర్ చేతకాని సీపీ ఇంట్లో కూర్చో అని మండిపడ్డారు. ఈ క్రమంలో డీజీపీతోనే బండి సంజయ్ నేరుగా ఫోన్లో మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల తలల పగలకొడుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. పోలీసులకు జీతాలు కేసీఆర్ జేబుల్లోంచి ఇస్తున్నారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఉండేది ఇంకో 6 నెలలేనని... తక్షణమే పాదయాత్ర ప్రశాంతంగా కొనసాగేలా చూడండని బండి సంజయ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. వెంటనే స్పందించాల్సిందేన్న ఆయన.... లేనిపక్షంలో గాయపడ్డ కార్యకర్తలను తీసుకుని మీ వద్దకొస్తానని.. బండి సంజయ్ డీజీపీకి డెడ్ లైన్ పెట్టారు. కాగా ఈ ఘటన అనంతరం బండి సంజయ్ పాదయాత్ర యథావిధిగా కొనసాగింది.

బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర 13వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో దేవరుప్పల బీజేపీ శ్రేణులు బాణాసంచా కాలుస్తూ స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, కళాకారుల నృత్యాలతో బండి సంజయ్ పాదయాత్రకు యువకులు నీరాజనం పలికారు. గ్రామంలోని ఆడపడుచులు బండి సంజయ్ కి హారతి పట్టి స్వాగతం చెప్పారు.ఈ క్రమంలో దేవరుప్పులలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పాదయాత్రలో ఉద్రికత్త చోటు చేసుకుంది. బండి సంజయ్ పాదయాత్రలో టీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్లదాడి చేశారు. సంజయ్ ప్రసంగిస్తుండగా టీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యోగాలపై ప్రశ్నించారు. దీంతో టీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణ తోపులాటకు దారి తీసింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఇరువర్గాల కార్యకర్తలను చెదరగొట్టారు. దేవరుప్పుల ఘటనతో పోలీసులపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ సెక్యూరిటీని నిరాకరించారు. భద్రతా సిబ్బందిని ఉపసంహరించుకోవాలని సంజయ్ నిర్ణయించారు. నా భద్రతను మా కార్యకర్తలే చూసుకుంటారని అంటూ బండి సంజయ్ స్పష్టం చేశారు. అడుగడుగునా పోలీసుల వైఫల్యం కనిపిస్తోందన్నారు. ప్రజల సమస్యలను సీఎం కేసీఆర్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేసీఆర్ పాలన రజాకార్లను తలపిస్తోందన్నారు. విస్నూర్ దొరను తరిమికొట్టినట్లు.. కేసీఆర్‌నూ ప్రజలు తరిమికొడతారని అన్నారు. వరంగల్‌లో మల్టీ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి ఏమైందని బండి సంజయ్ ప్రశ్నించారు. టీఆర్ఎస్ నేతల కాళ్ల కింద భూమి కదులుతున్నందునే ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి ఓర్వలేకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో దాడులు మంచివి కావన్న ఆయన.. ఎన్ని దాడులు చేసినా, ఎంత డబ్బు ఖర్చు పెట్టినా కేసీఆర్ కుటుంబ పాలనను ప్రజలు అంతం చేస్తారని అన్నారు. రాష్ట్ర పోలీసులు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాదయాత్ర చేస్తుంటే శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత వారికి లేదా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ కనుసన్నల్లో పోలీస్ వ్యవస్థ నడుస్తోందన్న కిషన్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీ మరో ఐదారు నెలలు మాత్రమే ఉంటుందని అన్నారు. ఆరు నెలల్లో తెలంగాణలో అసలైన ప్రజాస్వామ్య ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదిలావుంటే చేతకాని టీఆర్ఎస్ నాయకులు బండి సంజయ్‌పై దాడి చేశారని ఎమ్మెల్యే రాజాసింగ్ మండిపడ్డారు. మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు దేనికీ పనికిరాడని విమర్శించారు. బండి సంజయ్‌పై దాడులతో కుట్ర చేస్తే ఆయన అగుతారా? అని ప్రశ్నించారు. పోలీసులకు తెలిసే దాడి జరిగిందని ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక ఏం జరుగుతుందో పోలీసులు ఆలోచించుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఇదే పని చేస్తే మీ ఎమ్మెల్యేలు తిరగగలరా? అని ఆయన ప్రశ్నించారు.

## రష్దీపై దాడి ఘటనపై స్పందించిన ఇరాన్

తమను నిందించడంపై తీవ్ర అసహనం

ఇరాన్ విదేశాంగ శాఖ ప్రకటన విడుదల

టెహ్రాన్,అగస్టు15: బుకర్ ప్రైజ్ రచయిత, భారత సంతతికి చెందిన సల్మాన్ రష్దీ దాడిపై ఇరాన్ మౌనం వీడింది. దాడి వెనుక ఇరాన్ ప్రమేయం ఉందంటూ దాడి జరిగినప్పటికీ నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. అయితే దాడి విషయంలో తమను నిందిచడంపై ఇరాన్ తీవ్ర అసహనం వెల్లగక్కింది. ఈ దాడి విషయంలో నిందించాల్సింది.. సల్మాన్ రష్దీ, ఆయన మద్దతుదారుల నేనని ఇరాన్ విదేశాంగ శాఖ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. వాక్ స్వాతంత్య్రం అనేది.. తన రచనలో ఒక మతానికి వ్యతిరేకంగా రష్దీ చేసిన అవమానాలను ఎంత మాత్రం సమర్థించదు అని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి నాజర్ కన్నాని తెలిపారు. ఇస్లామిక్ పవిత్రతలను అవమానించడం ద్వారా ఆయన కోట్ల మంది ఉన్న ఇస్లాం సమాజం నుంచి వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. దాడికి ఆయన్ని, ఆయన అనుచరులను తప్ప ఎవరినీ నిందించలేం. అంతేగానీ.. ఈ దాడి విషయంలో అసలు ఇరాన్‌ను నిందించే హక్కు ఎవరికీ లేదు. అది మాకు సంబంధంలేని విషయం అని నాజర్ కన్నాని తెలిపారు. 'నిందితుడిని పొగుడుతూ వెలువడ్డ కథనాలు, సోషల్ మీడియా సంబురాల' గురించి మీడియా నుంచి ప్రశ్న ఎదురుకాగా.. ఆ కథనాలు ప్రధానంగా ప్రచురితం అయ్యింది మాజీ అధ్యక్షుడు అయతొల్లా రుహోల్లాహ్‌కు చెందిన పత్రికల్లోనే అని, ఇక సోషల్ మీడియాలో ప్రజాభిప్రాయాలను తప్పుబట్టడం సాధ్యం కాదని ఆయన వెల్లడించారు. సల్మాన్ రష్దీపై దాడికి పాల్పడ్డ నిందితుడు హాది మతార్ గురించి మీడియాలో చూడడమే తప్ప.. అతని గురించి తమకెలాంటి సమాచారం లేదని ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇదిలా ఉంటే.. ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ ఈ దాడికి పాల్పడి ఉండొచ్చని అనుమానాలు ఉన్నాయి. 1998లో పబ్లిష్ అయిన ది సాటానిక్ వెర్సెస్.. ఇస్లాంకు వ్యతిరేకంగా ఉండడం, ఆ నిషేధిత నవలపై ఆగ్రహం వెల్లగక్కిన అప్పటి ఇరాన్ అధినేత అయతొల్లా రుహోల్లాహ్ ఖోమెయిని.. ఒక ఫత్వా జారీ చేశారు. రష్దీని చంపిన వాళ్లకు భారీ రివార్డు ప్రకటించారు. ఆ భయంతో దాదాపు చాలా ఏళ్లు సల్మాన్ రష్దీ అజ్ఞాతవాసం లోనే ఉండిపోయారు. శుక్రవారం న్యూయార్క్‌లో జరిగిన ఓ ఈవెంట్‌కు వెళ్లిన ఆయనపై నిందితుడు హాదీ మతార్.. పదునైన ఆయుధంతో దాడి చేశాడు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది.

### ఎందరో త్యాగధనుల పోరాటం ఈ స్వాతంత్ర్యం: కొప్పుల

జగిత్యాల,అగస్టు15: ఎంతో మంది మహనీయుల పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించిందని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రిటీష్ పాలనను అంతమెందించేందుకు ఎందరో వీరులు తమ ప్రాణాలను బలిపెట్టారన్నారు. వీరుల త్యాగఫలితంతో ఏర్పడిన స్వాతంత్య స్ఫూర్తిని భావితరాలకు అందజేయాల న్నారు. అనంతరం వివిధ వేషధారణలో ఉన్న చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, జెడ్పీటీసీ బత్తిని అరుణ, ఎంపీపీ చిట్టి బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ రామన్న, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అయ్యోరి రాజేష్, వైస్ చైర్మన్ సునిల్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఆత్మనిర్భర భారత్ వైపు పురోగమిద్దాం

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు పిలుపు

హైదరాబాద్,అగస్టు15: ఆత్మ నిర్భర భారత్ వైపు పురోగమిద్దామని దేశ ప్రజలకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు పిలుపునిచ్చారు. వెంకయ్యానాయుడు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని తన నివాసంలో భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్యానాయుడు మాట్లాడుతూ.. తమ నివాసంలో జాతీయ జెండాను ఎగురవేయడం ఎంతో ఆనందాన్ని అందించింది. భారత జాతిని సంఘటితం చేయగల ప్రేరణాత్మక శక్తి... మన మువ్వన్నెల జెండా అని పేర్కొన్నారు. స్వరాజ్యం సముపార్జించుకుని 75 ఏళ్ళు గడిచిన నేపథ్యంలో స్వాతంత్య్ర అమృతోత్సవాల పేరిట నాటి స్వరాజ్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ రోజు స్వాతంత్య్ర దినోత్సవాన్ని జరుపుకోవడం ముదావహమన్నారు. ఈ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మన జాతీయ విలువైన ఏకత్వం, సామరస్యం, సార్వత్రిక సౌభ్రాతృత్వాలను మన ఆచరణ ప్రతిబింబించాలన్నారు. ఈ శుభ సందర్భంలో మన స్వతంత్ర సమరయోధులను స్మరించుకుందామని వెంకయ్యానాయుడు పేర్కొన్నారు. వారు కలలుగన్న నవభారతాన్ని నిర్మించుకునేందుకు కంకణబద్ధులమవుదామన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో సాధించిన విజయాలను, ప్రగతిని చూసి గర్విస్తూ పేదరికం, నిరక్షరాస్యత, సాంఘిక అసమానతలు, లింగ వివక్ష, అవినీతి వంటి సవాళ్ళను సమైక్యంగా కలిసి కట్టుగా ఎదుర్కొందామన్నారు.

## భారత్ బయోటెక్ చుక్కల మందు టీకా

ప్రయోగ పరీక్షలు విజయవంతంపై ప్రకటన

హైదరాబాద్,ఆగస్ట్15: భారత్ బయోటెక్ చుక్కల మందు టీకా విజయవంతమైంది. మూడో దశ ప్రయోగాల్లో ఫలితాలు సానుకూలంగా వచ్చినట్లు ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ విషయాన్ని సంస్థ అధికారిక ట్విటర్ ఖాతాలో పోస్టు చేసింది. భారత్ బయోటెక్ నాసల్ వ్యాక్సిన్ బీబీవీ154 ను విజయవంతం గా అభివృద్ధి చేసింది. మూడో దశ ప్రయోగాల్లో ఫలితాలు సానుకూలంగా వచ్చినట్లు ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ విషయాన్ని సంస్థ అధికారిక ట్విటర్ ఖాతాలో పోస్టు చేసింది. ఈ టీకా పూర్తిగా సురక్షితమైందని, వ్యాధినిరోధక శక్తిని సమర్థంగా ప్రేరేపిస్తోందని వెల్లడించింది. కొన్ని మార్పులు చేసిన అడినోవైరస్ వెక్టార్ సాయంతో ఈ టీకాను అభివృద్ధి చేసినట్లు తెలిపింది. 'వాషింగ్టన్ యూనివర్సిటీ ఇన్ సెయింట్ లూయిస్' భాగస్వామ్యంతో ప్రత్యేకంగా అభివృద్ధి చేసినట్లు వివరించింది. ఈ టీకాను నాసికా రంధ్రాల ద్వారా తీసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ఈ ప్రయోగ ఫలితాలను ఔషధ నియంత్రణ సంస్థలకు అందజేసినట్లు వెల్లడించింది. ముఖ్యంగా పేద, మధ్యతరగతి దేశాలకు అతి తక్కువ వ్యయంతో టీకాను అందించాలనే లక్ష్యంతో ఈ నాసల్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినట్లు భారత్ బయోటెక్ పేర్కొంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ సాయంతో భారత ప్రభుత్వం ఈ టీకా అభివృద్ధి, ప్రయోగాలకు సహకరించినట్లు వివరించింది. బీబీవీ154 టీకాను ప్రాథమిక డోస్‌గా, బూస్టర్ డోస్‌గా వినియోగించడంపై వేర్వేరుగా ప్రయోగాలను నిర్వహించారు. ఈ టీకాను 2-8 డిగ్రీల సెల్సియస్ వద్ద భద్ర పర్చి సులభంగా రవాణా చేయవచ్చు. దేశ స్వాతంత్య దినోత్సవం నాడు బీబీవీ154 టీకా విజయవంతమైందని ప్రకటించినందుకు గర్వపడుతున్నామని భారత్ బయోటెక్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సుచిత్రా ఎల్లా పేర్కొన్నారు.

## కర్నాటకలో ఘోరరోడ్డు ప్రమాదం

ఐదుగురు హైదరాబాదీల దుర్మరణం

బెంగళూరు,ఆగస్ట్15: కర్ణాటకలోని బీదర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న ఓ కారు కంటైనర్‌ను ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఐదుగురు మృతి చెందగా మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులు హైదరాబాద్ బేగంపేట్ వాసులుగా గుర్తించారు. మృతుల్లో గిరిధర్(45), అనిత(30), ప్రియ(15), మహేష్(2), డ్రైవర్ జగదీష్(30)లుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను హర్షవర్ధన జిల్లా ఆస్పత్రికి తరలించారు. కర్ణాటక కలబురిగి జిల్లా గంగాపూర్ దైవదర్శనానికి వెళ్లిన క్రమంలో కారు ప్రమాదానికి గురైంది. ఐదుగురు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.



## జనగామ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జనగామ ఆగస్ట్ 15 ( ప్రజామంటలు):** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా



జనగామ జిల్లా కేంద్రం ధర్మ కంచ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వీకరించారు. అనంతరం ప్రజలు, స్వాతంత్ర్య సమర యోధులు, పుర ప్రముఖులు, జనగామ ఎమ్మెల్యే యాదగిరి రెడ్డి, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, కలెక్టర్ శివ లింగయ్య, స్కూల్స్ విద్యార్థులు తదితరుల సమక్షంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడారు.

## నర్మెట్ట లో భాజాపా ఆధ్వర్యంలో 76వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**నర్మెట్ట ఆగస్ట్ 15 ( ప్రజామంటలు):** నర్మెట్టలో భాజాపా మండల అధ్యక్షులు ధారవత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన భారత దేశ 76వ స్వతంత్ర దినోత్సవ



వేడుకలు. పాల్గొన్న బిజెపి జిల్లా కార్యదర్శి సుక్క అనిల్ కుమార్, సీనియర్ నాయకులు పాతూరి కరుణాకర్ రెడ్డి, సాతేలి రాజు, మండల అధికార ప్రతినిధి వాసుదేవరెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్,శంకరయ్య, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ నరేష్, స్పోర్ట్స్ కన్వీనర్ నక్క సంపత్, బీజేవైఎం ఉపాధ్యక్షులు రాజబోయిన శ్రీనివాస్,బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ధరావత్ రాజు, గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు ధరావత్ కిషోర్, భూత అధ్యక్షులు పాతూరి నారాయణరెడ్డి, రాజబోయిన జహంగీర్, కిరణ్, రాజు, భూమయ్య, కరుణాకర్, మధు శేఖర్ తదితరులు

## యధేచ్ఛగా గుడుంబా అమ్మకాలు

### ఎక్సైజ్ అధికారులు ఇకనైనా చర్యలు తీసుకోండి

**రాయికల్ ఆగస్టు 15 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని కైరిగూడెం



గ్రామంలో నాటుసార (గుడుంబా) యధేచ్చగా అమ్మకాలు చేస్తున్నారని గతంలో పలుమార్లు స్థానిక అధికారులకు, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ గ్రామంలో గుడుంబా అమ్మకాలు మాత్రం ఆగడం లేదని, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మారుమూల ప్రాంతాల్లో గుడుంబా సేవించి మరణిస్తున్నారని పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. గ్రామంలో గుడుంబా అమ్మకాలు అరికట్టకపోతే గ్రామ అభివృద్ధి జరగదని,గుడుంబా సేవించడం ద్వారా గ్రామస్తులు ఆస్పత్రుల పాలవుతున్నారని అధికారులు స్పందించి గుడుంబా అమ్మకాలను అరికట్టాలని పంచాయతీ కార్యదర్శి కోరిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది.



రాయికల్ మండలం ఒడ్డెలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన డాక్టర్ నరేంద్ర. పాల్గొన్న ఫార్మసీ దీపిక, స్టాఫ్ నర్స్ మౌనిక, ల్యాబ్ టెక్నీషియన్ రంజిత్, జూనియర్ అసిస్టెంట్ గంగాధర్, రాము, సమియుద్ధిన్, లక్ష్మి తదితరులు



తరిగొప్పుల తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అరుణ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు. పాల్గొన్న ఆర్ఐ గుజ్జు రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, నరేష్ తదితరులు

## జగిత్యాలలో ఘనంగా స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

- **ఖిలాలో జాతీయ జెండా ఎగురవేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్**
- **కలెక్టరేట్, జెడ్పి, ఎస్పీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ జీపిల్లో మువ్వన్నెల జెండా రెపరెపలు**

**జగిత్యాల ఆగస్టు 15 (ప్రజామంటలు):** జగిత్యాలలో 75వ స్వాతంత్ర వజ్రోత్సవాలు వేడుకలు ఘనంగా జరిగాయి. వాడ వాడల, పల్లెల్లో, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, గ్రామపంచాయతీల్లో మువ్వన్నెల జెండా రెపరెపలడాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఖిల్లాలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ త్రివర్ణ పథాకాన్ని ఎగురవేసి వివిధ రంగాల్లో సేవా చేసిన వారికి అవార్డులు, ప్రశసా పథకాలు అందజేశారు. జాతీయ జెండా పతాకావిష్కరణ అనంతరం ఆస్తుల డిస్ట్రిబ్యూషన్ లో భాగంగా బ్యాంకు లింకేజీ కింద 365 గ్రూపులకి 25 కోట్లు, స్త్రీ నిధి కింద 2178 గ్రూపులకి 21 కోట్లు రుణాలను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జగిత్యాల జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన పంద్రాగస్టు వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కలెక్టర్ రవి గుగులోతు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బిఎస్ లత పలు శాఖల అధికారులు, సిబ్బంది ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే ఎస్పీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా ఎస్పీ సింధుశర్మ జాతీయ జెండాను ఎగురవేసి త్యాగధానుల ఆశయాలను గుర్తుచేసుకున్నారు.

**జడ్పీ కార్యాలయంలో...**

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా పరిషత్ చైర్మెన్ దావ వసంత సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు రాంమోహన్ రావు,మహేష్ కో - ఆప్షన్ మెంబర్ షేక్ అంజద్ జడ్పీ సీఈఓ రామానుజ చార్యులు,డి పి ఆర్ ఈరహ్మాన్, వెటర్నరీ డిడి మనోహర్,డిఈఈ మిలింద్ జిల్లా పరిషత్ సిబ్బంది,పంచాయితిరాజ్ సిబ్బింది,వెటర్నరీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే క్వార్టర్స్ లో....**

75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జాతీయ పతాక ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ దావ వసంత తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం ఆయన పలు వార్డులల్లో కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు వివిధ సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితమే ఈ స్వేచ్ఛ స్వాతంత్ర్యలు అన్నారు.

**కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో...**

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి స్థానిక ఇందిరాభవన్ లో త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాతబస్టాండ్ లో జాతీయ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జగిత్యాల పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు వజ్రోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.



**మున్సిపల్ కార్యాలయంలో...**

75 వ భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ భోగ శ్రావణి ప్రవీణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జగిత్యాల పట్టణ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చెర్మెన్ గోలి శ్రీనివాస్, కమీషనర్ స్వరూప రాణి, మున్సిపల్ కౌన్సిలర్ లు, కో అప్షన్ సభ్యులు, డిఈ రాజేశ్వర్, అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్వంతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా పెగడపల్లి మండలం బతికేపల్లిలో 50 మంది వృద్ధులకు సర్పంచ్ తాటిపర్తి శోభారాణి శాలువా, పూల బొకేలతో ఘనంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సన్మానించారు. జగిత్యాల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ప్రెస్ క్లబ్ సభ్యులు జాతీయ జెండాను ఎగురవేశారు. సబ్ రిజిస్టార్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, అటవీశాఖ, ఎక్సయిజ్ శాఖ, డిఎస్పీ, డిఈఓ, పంచాయతీ రాజ్ ఈఈ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీ, కార్మిక, ఎంప్లాయ్ మెంట్, ట్రెజరరీ, తదితర శాఖల కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు.

## ఆర్డీవో చాంబర్ లో నల్ల బ్యాడ్జ్ తో నేలపై కూర్చొని జర్నలిస్ట్ నిరసన

- **జర్నలిస్టులకు సమాచారం ఇవ్వని ఆర్డీవో జయచంద్రారెడ్డి క్షమాపణ చెప్పాలి**
- **హుస్నాబాద్ అసెంబ్లీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేశాచార్యులు**

**హుస్నాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయంలోని ఆర్డీవో జయచంద్రారెడ్డి చాంబర్ ఎదుట ఓ సీనియర్ జర్నలిస్ట్ నేలపై కూర్చొని తన నిరసన ను ప్రదర్శించిన సంఘటన సోమవారం చోటు చేసుకున్నది. భారత స్వాతంత్ర్య వేడుకలకు గతంలో విలేఖరులకు ఆహ్వాన లేఖ పంపే సంస్కృతిని నేటి ఆర్డీవో జయచంద్రారెడ్డి కాల రాయడాన్ని నిరశిస్తూ హుస్నాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కందారపు రమేశాచార్యులు ఆర్డీవో చాంబర్ ఎదుట నల్లబ్యాడ్జ్ ధరించి నేలపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రమేశాచార్యులు మాట్లాడుతూ.... ఆర్డీవో స్థాయి అధికారి కి సమాజంలో మీడియా పాత్ర ఏమిటో తెలియకపోవడం శోచనీయమన్నారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా కనీసం ఫోన్ కాల్ రిసీవ్ చేసుకోకుండా నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. దేశ వ్యాపితంగా పండగ వాతావరణంలో నిర్వహించే 75 స్వాతంత్ర్య వజ్రోత్సవాలకు పిలవాల్సిన ఆర్డీవో జయచంద్రారెడ్డి కనీసం స్వాతంత్ర్య (ఆగస్టు15)దినోత్సవానికి కూడా మీడియాకు సమాచారం ఇవ్వకపోవడం ఇదిపూర్తిగా నిర్లక్ష్యమేనన్నారు. పోనీ ఈ ఒక్కసారే కాదు సుమా!. గడిచిన రెండున్నరేళ్లుగా ఇదే పరిస్థితి అన్నారు. మీడియా పట్ల ద్వంద వైఖరి అవలంభించిస్తున్న హుస్నాబాద్



ఆర్డీవో జయచంద్రారెడ్డి సమాచారమివ్వని విలేఖరులకు భేశరతుగా క్షమాపణ చెప్పాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ రమేశాచార్యులు డిమాండ్ చేశారు.

## భీమదేవరపల్లి మండలంలో వజ్రోత్సవ వేడుకలు

**భీమదేవరపల్లి ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** 75 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు భీమదేవరపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు.

**ఎస్ఆర్కే లీడ్ స్కూల్లో....**

ములుకనూర్ లోని ఎస్ఆర్కే స్కూల్లో ప్రిన్సిపల్ జాతీయ జెండా ఎగురేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు అలరించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో.....**

కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ములకనూరులోని అంబేద్కర్ కూడలి వద్ద జాతీయ జెండా మండల అధ్యక్షులు ఉసకోయిల ప్రకాష్ ఎగురేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఒద్దుల సంపత్, ప్రధాన కార్యదర్శి మీస మహేష్, కాంగ్రెస్ నాయకులు పొన్నాల మురళి, తాళ్ళ పెల్లి కిరణ్, ఒల్లాల రమేష్, మౌలానా, మాజీ ఎంపిటిసి గనబోయిన కొమురయ్య, సారయ్య, రామచంద్రం, మొగిలి, సదానందం, ధర్మేంద్రరెడ్డి, సంపత్, మోహన్, షెడ్రిక్, సుమన్, కోట, పోలు రాజు, సంజీవ్, ప్రభాకర్, సదానందం పాల్గొన్నారు.

**మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో....**

ఎంపీపీ జక్కుల అనితా రమేష్ యాదవ్, జెడ్పీటీసీ వంగ రవి, తహశీల్దార్ ఉమారాణి, ఎంపిడిఓ లంకపల్లి భాస్కర్, ఎంపిఓ నాగరాజు, ఏపీఓ కుమారస్వామి, శరీఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ కృష్ణ యాదవ సంఘంలో....**

జెండా ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా డా. మాలతి (వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్) గ్రామ యాదవులు పాల్గొన్నారు. శ్రీ



వీరభద్ర స్వామి దేవస్థానంలో భారత జాతీయ జెండాను ఎగరవేసి భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బైక్ రాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అర్చకులు రాజయ్య, అర్చకులు సదానందం, రాంబాబు, శ్రీకాంత్, వీరభద్రయ్య, శరత్ చంద్ర, శివ కుమార్ రమేష్, సిబ్బంది మల్లారెడ్డి, రామ కృష్ణారావు, సంజీవ రావు, సందీప్, శ్రీధర్, బిక్షపతి, రాజేందర్, భక్తులు పాల్గొన్నారు.

**ములుకనూర్ సహకార సంఘంలో....**

అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి జాతీయజెండా ఎగుర వేయగా, సహకార జెండాను జనరల్ మేనేజర్ మర్పాటి రాంరెడ్డి ఏగురేశారు.

## ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలు....

**మెట్టుపల్లి ఆగస్టు 15 (ప్రజా మంటలు):** మెట్పల్లి లోని బీజేపీ కోరుట్ల



నియోజకవర్గ కార్యాలయంలో జాతీయ జెండాను బీజేపీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ జె యన్ వెంకట్ గారు ఆవిష్కరించారు. జెండా పండగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా జాతీయ జెండా ఆవిష్కరణ గావించి, నాయకులు జెండా వందనం జేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం మెట్పల్లి రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## బోయిన్ పల్లి లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బోయిన్ పల్లి ఆగస్టు 15 (ప్రజామంటలు):** స్థానిక బోయిన్ పల్లి లోని న్యూ సిటీ



కాలనీ లో ఉన్న రోషిని ఎడ్యుకేషనల్ సొసైటీ వారి హనీ కిడ్స్ ప్లే స్కూల్ విద్యాసంస్థలో సోమవారం 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెంటర్ హెడ్ రాగిణి రెడ్డి, ఫౌండర్ కాట్రగడ్డ వరుణ్ చౌదరి గార్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## కృష్ణాజిగూడెం లో 75వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

**చిల్పూర్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** కృష్ణాజిగూడెం గ్రామ లో విజయడైరి



సోసైటీ సారథ్యం లో సాదం రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేస్తున్న చేర్మెన్ గ్రామ సోసైటీ డైరెక్టర్ లు ఉపాధ్యక్షులు సంగి రమేష్, వడ్లకొండ లక్ష్మయ్య, సాదం యాదగిరి, దాసరి ఆగులు, కుంచాల బొందయ్య జక్కుల రాజు, కాసాని పవన్ గ్రామ సర్పంచ్ పుట్ట అంజలీదేవి, ఎంపీటీసీ సాదం నర్సింహాలు, ఉపసర్పంచ్ సాదం రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఇండిపెండెన్స్ వేడుకల్లో కావ్య కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ పద్మారావునగర్ లో భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా



జరిగాయి. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సతీమణీ కావ్యరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రెసిడెంట్ బి.శ్యాంసుందర్ గౌడ్, సికింద్రాబాద్ పార్లమెంటరీ ఇంచార్జ్ తడిసిన రాజశేఖర్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ హరినాథ్ నాయీ, సీనియర్ నాయకులు అల్లబోయిన ఆనంద్ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ ఉమేశ్ ఖండేల్వాల్ నాయకులు బి.లక్ష్మన్, కె.శివరామకృష్ణ, రాధికా దేశ్ పాండే, పవన్కుమార్, కార్పొరేటర్ చీర సుచిత్ర, శ్రీకాంత్, ఎక్కాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసు ఆవరణలో జాతీయ జెండా ఎగరవేసిన ఎంపీపీ మేకల స్వప్న



మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా వరుసగా రెండు సంవత్సరాలు ఉత్తమ మండలం గా అవార్డు అందుకున్న కొత్తపల్లి మండల ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి

ముంబై లో 15వ ఆగస్టు రోజు మేయర్ హాలు, అందేరీలో డాక్టర్



బి. ఆర్. అంబేద్కర్ మనుమడు, డాక్టర్ భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ చేతుల మీదుగా పోస్టల్ డిపార్ట్మెంట్ వారు, కమాండర్ సునీల్, మరియు జైలర్ మంజరి మేడం, డాక్టర్ షేక్ చాంద్ పాషాకు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ అవార్డు తో ఘనంగా సత్కరించారు. ఆయనను మేధావులు కళాకారులు, ఉపాధ్యాయ బృందం మరియు జగిత్యాల మిత్రులు ఆయనకు అభినందనలు తెలియజేసారు.



భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు



ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్లో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన సి.ఐ. శ్రీనివాస్, ఎస్.ఐ. పరమేష్



స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన జగిత్యాల జిల్లా పరిషత్ ఛైర్మెన్ దావ వసంత సురేష్. పాల్గొన్న జడ్పీటీసీ సభ్యులు రాంమోహన్ రావు, మహేష్ కో ఆప్షన్ మెంబర్ షేక్ అంజద్, జడ్పీ సీఈఓ రామానుజ చార్యులు, డీపీఆర్ఈ రహ్మాన్, డీడీ వెటర్నరీ మనోహర్, డీఈఈ మిలింద్, మరియు జిల్లా పరిషద్ సిబ్బంది, పంచాయితిరాజ్ సిబ్బంది, వెటర్నరీ శాఖ సిబ్బంది






ఆజాదీకా అమృత్ మహోత్సవ్ , 75 ఏళ్ల స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా జగిత్యాల శాతవాహన యు.పి.యస్. , వాణీ నగర్, జగిత్యాల పాఠశాలలో వైభవంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు.





# షటిల్ పోటీల విజేత సికింద్రాబాద్ రైడర్స్

**సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని చిలకలగూడ నాగులూరి నర్సింహా జీహెచ్ఎంసీ పార్కులో నిర్వహించిన అవుట్డోర్ మెన్స్ డబుల్స్ షటిల్ బాడ్మింటన్ పోటీల్లో సికింద్రాబాద్ షటిల్ రైడర్స్ విజేతగా నిలిచింది. పోటీల్లో మొత్తం 26 జట్లు పాల్గొన్నగా రైడర్స్కు చెందిన చంద్రశేఖర్, గణేష్ ప్రథమ, శ్రీనివాస్, లోకేష్రెడ్డి ద్వితీయ, శ్రీశాంత్, లేవీలు తృతీయ, ఉత్తమ ప్లేయర్గా జనార్ధన్రెడ్డిలు బహుమతులు గెలుచుకున్నారు. బిట్ల రఘునందన్ (బీఎన్ఆర్) అనీల్కుమార్లు రిఫరీలుగా వ్యవహరించారు. పార్కు ప్రాంగణంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో నాలుగూరి నర్సింహా వెల్ఫేర్ అసోషియేషన్ ఛైర్మన్ నాగులూరి సాయిబాబా విజేతలకు బహుమతులు అందించారు. మానసిక, శారీరక ధృడత్వానికి షటిల్ బాడ్మింటన్ క్రీడ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. సీతాఫల్మండి కార్పోరేటర్ సామల హేమ, టీఆర్ఎస్ నాయకుడు కరాటేరాజు, కరుణాకర్ నాయుడు లు హాజరై క్రీడకారులను అభినందించారు. కార్యక్రమంలో నాగులూరి వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులు శర్మ, మార్పల్లి రవి, సికింద్రాబాద్ షటిల్ రైడర్స్ అసోషియేషన్ ప్రతినిధులు రాజీవ్, జితేంద్ర, స్వామి, శ్రీనివాసగౌడ్, రాంబాబు, ప్రసాద్, కిరణ్, మున్నాబాయ్, బాలరాజ్, హాసిని, రక్ష, శృతి, రోహిత్, శశాంక్, సిద్దు, సందీప్, సాత్విక్లతోపాటు పద్మారావునగర్, సమోసగార్డెన్ పార్కులకు చెందిన క్రీడకారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




# మంత్రి చేతుల మీదుగా పలువురు పోలీస్లకు పథకాలు

**అభినందించిన జిల్లా ఎస్పీ**

**జగిత్యాల ఆగష్టు 15 (ప్రజామంటలు):** పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు అందించే అత్యంత ప్రతిషాత్మకమైన పోలీస్ పతకాలకు ఎంపిక అయి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా తీసుకున్న జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది. ఉత్కృష్ట, సేవ పతకాలకు ఎంపిక అయి మంత్రి చేతుల మీదుగా జిల్లా పోలీసులు 1. రాజశేఖర్ రాజు సీఐ ఆఫ్ పోలీస్ కోరుట్ల (ఉత్కృష్ట సేవ పతకం) 2. సుధీర్ రావు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మేడిపల్లి ( సేవా పథకం), 3. చంద్ర శేఖర్ ఏ ఎస్ఐ -1751 జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ (సేవా పథకం), 4. కృష్ణ కుమార్ ఏ ఎస్ఐ -1855 మల్యాల పోలీస్ స్టేషన్ (సేవా పథకం), 5. ఎం .రాజయ్య హెడ్ కానిస్టేబుల్ -794 కోరుట్ల పోలీస్ స్టేషన్ (సేవా పథకం), 6. షేక్ మొహమ్మద్ హెడ్ కానిస్టేబుల్- 2878 డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్ (సేవా పథకం), 7. మొహమ్మద్ సర్ఫ్రార్ అలీ కానిస్టేబుల్-2954 కోరుట్ల పోలీస్ స్టేషన్ (సేవ పథక0), 8. స్వామి హెూం గార్డ్ - 413 ( ఉత్కృష్ట సేవ పథకం)), 9. ఎల్లయ్య కానిస్టేబుల్ -2408 ( ఉత్కృష్ట సేవ పథకం) 10. సురేష్ హెూం గార్డ్ -445 ( ఉత్కృష్ట సేవ పథకం), 11. రాజేశం హెూం గార్డ్ -618 ( ఉత్కృష్ట సేవ పథకం), 12. అశోక్ హెడ్ కానిస్టేబుల్-290 (సేవ పథకం), 13. గజేందర్ ఏ ఎస్ఐ -1653 బీర్పూర్ పోలీస్ స్టేషన్ (సేవ పథకం)



తీసుకున్నారు.

# గల్ఫ్ జెఏసి నాయకుడికి అంతర్జాతీయ ఆహ్వానం

**హైదరాబాద్ ఆగష్టు 15 (ప్రజామంటలు):** థాయిలాండ్ లో వలస కార్మిక నాయకులకు శిక్షణ . థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్లో ఈనెల 17 నుండి 19 వరకు మూడు రోజుల పాటు జరిగే గల్ఫ్ వలసల అంతర్జాతీయ సమావేశానికి గల్ఫ్ జెఏసి నాయకుడు సంగిరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి ఆహ్వానం అందింది. గల్ఫ్ ఉద్యోగాల భర్తీ, నియామక ప్రక్రియలో అనుసరించాల్సిన పారదర్శకమైన, న్యాయమైన, నిష్పాక్షికమైన, నైతికమైన పద్ధతుల గురించి అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న ప్రయత్నాల గురించి ఈ సదస్సులో చర్చ జరుగుతుంది. ఫెయిర్ అండ్ ఎథికల్ రిక్రూట్మెంట్, స్ట్రాటజిక్ రిపోర్టింగ్ అనే ఈ వర్క్షాప్ లో గల్ఫ్ వలస కార్మిక నాయకులకు సామర్థ్యపెంపు (కెపాసిటీ బిల్డింగ్) శిక్షణ ఇస్తారు. ఫిలిఫ్ఫిన్స్ కేంద్రంగా పనిచేసే మైగ్రెంట్ ఫోరం ఇన్ ఏసియా (ఎంఎఫ్ఏ) అనే సంస్థ, థాయిలాండ్ కేంద్రంగా పనిచేసే హ్యూమన్ రైట్స్ అండ్ డెవలప్మెంట్ ఫౌండేషన్ (హెచ్ఆర్డిఎఫ్) అనే సంస్థ సంయుక్తంగా ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నారు. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐఓఎం) ఈ కార్యక్రమానికి సహకరిస్తున్నది. ఈ సందర్భంగా సంగిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ... గల్ఫ్ దేశాలలో ఉద్యోగాలు చేస్తున్న ఆసియా దేశాలకు చెందిన వలస కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం, పరిష్కార మార్గాలు తెలుసుకోవడం కోసం థాయిలాండ్ లో జరిగే వర్క్ షాప్ ఉపయోగపడుతుందని అన్నారు. అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమానికి తనకు అవకాశం కల్పించిన ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు మంద భీంరెడ్డి కి కృత్ఞతలు తెలిపారు.



# ఇండిపెండెన్స్ డే వేడుకల్లో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** 75 వ స్వాతంత్ర్య దినోత్సవమును పురస్కరించుకుని బన్సీలాల్ పేట్ డివిజన్ న్యూ బోలక్ పూర్ హనుమాన్ దేవాలయము వద్ద, న్యూ బోయిగూడ ఫ్లోరా హెూటల్ వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మాజీ మంత్రి, ఎన్.డీ.ఎమ్.ఏ. మాజీ ఉపాధ్యక్షులు మర్రి శశిధర్ రెడ్డి పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించారు. కార్యక్రమములో డివిజన్ అధ్యక్షులు గుంటి సత్యనారాయణ, అంబాలా ఈశ్వర్ బాబు, పుట్టి సత్యనారాయణ, చంద్ర పాల్ రెడ్డి, మంచాల గోపి, రఘునాథ్ గౌడ్, పార్శి మహేష్, వి. సందీప్ ఆనంద్, దొండే సురేష్, పిట్ల శ్రీనివాస్, బొజ్జ నర్సింగ్ రావు, పార్శి పరమేశ్, సగత్ వాళ్ళ వంశీ, జగదీష్, శ్యామ్, యం.బి. రాజ్ కుమార్, వెంకట్ రాజు, వేద్ ప్రకాశ్ యాదవ్, అనిత మాధవి, వట్టిపల్లి విజేయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







జగిత్యాల పట్టణం లోని శాతవాహన హై స్కూల్ లో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో స్వాతంత్ర వేడుకలలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు శ్యామసుందర్ నిర్వహణలో అనుశ్రీ, రఘు, హరి ప్రసాద్, ఆర్. దివ్య, సుజాత, సుమన్, ఆఫ్రీన్, పి. దివ్య, రషీద్, నిలోఫర్, సఫురా తదితరుల ఆద్వర్యంలో ఘనంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.



75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవాలు



మానాల లో ఘనంగా జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘము ఆధ్వర్యంలో తెలంగాణ అమరుడు శ్రీకాంత చారి 36 వ జన్మదిన వేడుకలు నిర్వహించి కేకు కట్ చేసి పంపిణి చేశారు.



కాకతీయుల చరిత్రకు ప్రతీక పొట్లపల్లి బురుజుపై జాతీయ జెండా ఆవిష్కరణ



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిరుమలాపూర్ లో ఘనంగా జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు

## ఉత్తమ మెడికల్ టెక్నీషియన్‌గా విద్యాసాగర్

**భీమదేవరపల్లి ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** స్వాతంత్ర దినోత్సవ



వేడుకలు పురస్కరించుకొని హనుమకొండ కలెక్టరేట్ లో జరిగిన వేడుకల్లో వైద్య ఆరోగ్యశాఖ విభాగంలో ఉత్తమ సేవలు అందించి నందుకుగాను వేలేరు మండల 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన రేణికుంట్ల విద్యాసాగర్, పైలెట్ రహీముద్దీన్లకు ప్రశంస పత్రాలు చీఫ్ విప్ శ్రీ దాస్యం వినయ్ భాస్కర్, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జడ్పీ చైర్మన్ డా. మరేపల్లి సుధీర్ కుమార్, ఎస్పీ తరుణ్ జోషి సమక్షంలో అందుకున్నారు. అవార్డు గ్రహీతలకు డిఎంహెచ్ఓ సాంబశివరావు, 108 ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ మరియు జిల్లా అధికారి విజేందర్ అభినందనలు తెలియజేశారు.



తరిగొప్పుల మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై డి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా 75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు. పాల్గొన్న ఏఎస్ఐ గౌసు, కానిస్టేబుల్స్ తదితరులు



హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్, మల్యాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ చేతుల మీదుగా గోలి రామయపల్లికి చెందిన వికలాంగుడు కొలిపాక శ్రీనివాస్ కు ట్రై సైకిల్ అందించి, సంస్థ ప్రతినిధులు గజ్జెల అశోక్ (ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత), జరిపోతుల మహేష్, గజ్జెల నవీన్ కుమార్, స్వామి రాయుడు, పవన్ అభినందించిన ఎమ్మెల్యే.

## విజ్ డమ్, శ్రీ విద్యా భారతి పాఠశాలలో స్వాతంత్ర వేడుకలు

**కొడిమ్యాల ఆగస్టు 15 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్ శ్రీ విద్యా భారతి విద్యాసంస్థలలో 76వ భారత



స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా గ్రామంలో పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి అనంతరం పతాకావిష్కరణ గావించి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం దీకొండ అశోక్, ఇక్బాల్ ఖాన్, వార్డ్ సభ్యులు. దీకొండ చంద్రశేఖర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 75 సంవత్సరాలు నిండిన పద్మశాలి కుల పెద్దలకు గౌరవ సన్మానం

**జగిత్యాల ఆగస్టు 15 (ప్రజామంటలు):** 75వ వజ్రోత్సవ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మన సంఘానికి సేవలందించిన 75 సంవత్సరాలు నిండిన పద్మశాలి కుల పెద్దలను గౌరవిస్తూ పద్మశాలి సేవా సంఘము పక్షాన వారిని అధ్యక్షుడు గౌరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తాటిపాముల



వినోద్ కుమార్, ఉపాధ్యక్షుడు చింతకింది రవిచందు, సహాయ కార్యదర్శి భోగ రాజు, కోశాధికారి మానపురి శ్రీనివాస్, డైరెక్టర్లు బొద్దున రాజేష్, ద్యావనపెల్లి రాజేందర్, మ్యాన శబరి, మ్యాన రమేష్, చెట్ పెల్లి గణేష్, గుండేటి స్వరాజ్యలక్ష్మిలను పద్మశాలి కులపెద్దలు పాల్గొని సత్కరించడం జరిగింది.

## మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

### డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు

**హుజురాబాద్ ఆగస్టు 15 (ప్రజామంటలు) :** ఈ నెల 17న ప్రాంతీయ ఆసుపత్రి హుజురాబాదులో తలపెట్టిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి ఆజాద్ ఇక అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎంహెచ్ఓ మేడం గారి ఆధ్వర్యంలో ఈ మెగా రక్తదాన శిబిరము నిర్వహించబడుతుందని సైదాపూర్, శంకరపట్నం, హుజురాబాద్ అర్బన్ చెల్పూర్ వావిలాల, ఇల్లంతకుంట, వీణవంక చెల్లూరు, మరియు జమ్మికుంట అర్బన్ లకు సంబంధించిన ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని డిప్యూటీ డిఎంహెచ్వో హుజరాబాద్ డాక్టర్ చందు ఒక పత్రిక ప్రకటనలో కోరారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని డిఎంహెచ్ఓ మేడం డాక్టర్ జువేరియా పర్యవేక్షిస్తారు.

# హుజురాబాద్ పట్టణంలో ఘనంగా జెండా పండుగ



**హుజురాబాద్ ఆగస్టు 15 (ప్రజామంటలు):** సోమవారం భారత స్వాతంత్ర్య దినోత్సవము సందర్భముగా హుజురాబాద్ పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో చైర్ పర్సన్ శ్రీమతి గందె రాధిక చే జాతీయ పతాకావిష్కరణ గావించడం జరిగినది. ఇట్టి కార్యక్రమము నందు రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ సిఐ శ్రీనివాస్, వైస్-చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, మున్సిపల్ కమిషనర్, వార్డు సభ్యులు, మునిసిపల్ సిబ్బంది మరియు మెప్మా ఆర్‌పి లు పాల్గొన్నారు. హుజురాబాద్ లోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల కార్యాలయాలలో, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల్లో మరియు విజ్ఞాన్ నెక్స్ట్ జెన్, శ్రీ కాకతీయ, కృష్ణవేణి, మోంటిస్సరి, వివేకేర్డిని, కేరళ టేట్రా మరియు శాతవాహన మొదలగు ప్రైవేట్ పాఠశాల్లో జాతీయ జెండాను ఎగురవేసి ఆటపాటలతో ఘనంగా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.



# ధర్మపురిలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

**ధర్మపురి ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** ధర్మపురి పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పలు కార్యాలయాలు, ప్రభుత్వ మరియు ప్రయివేటు సంస్థలు, పార్టీల పక్షాన సాంప్రదాయానుసారం జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. జాతీయ గీతాలను ఆలపించారు. ధర్మపురి మున్సిపాలిటీలో చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్ దార్ రవీందర్, మండల ప్రజా పరిషత్ లో ఎంపీపీ చిట్టిబాబు, వ్యవసాయ మార్కెట్లో చైర్మన్ రాజేష్ కుమార్, పోలీసు స్టేషన్ లో సిఐ రాంచందర్ రావు, ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో సిఐ ముత్యం, అటవీ కార్యాలయంలో శ్రీనివాస్, పీహెచ్ సిలో డాక్టర్ శ్రీనివాస్, విద్యుత్ సబ్ స్టేషన్ లలో మనోహర్, కనకయ్య, పశు వైద్యశాలలో డాక్టర్ రాజేందర్ రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏ డీ ఏ రాంచందర్, సిడిపివో మనెమ్మ, ఎంఆర్‌సిలో చెరుకు రాజన్న, ఐకేపీలో మండల సమాఖ్య అధ్యక్షులు శ్రీలత, ధర్మపురి, జైనా, తిమ్మాపూర్ పిఎసిఎస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, నరేశ్, సత్యనారాయణ, మోడల్ స్కూల్ లో బుచ్చన్న, మైనారిటీ గురుకులంలో మోహన్, వివిధ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగుర వేశారు. అలాగే డిగ్రీ, జూనియర్ కళాశాల, పలు విద్యా సంస్థలు, స్టేట్ బ్యాంకు, సహకార బ్యాంకు, పలు వాణిజ్య, కుల సంఘాలు, మండల టిడిపి, టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, ఎబివిపి పార్టీలు, ప్రెస్ క్లబ్, వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో సంబంధిత బాధ్యులు జెండాలను ఆవిష్కరించారు. కరోనా వ్యాప్తి నివారణ చర్యలలో భాగంగా భౌతిక దూరం పాటించి, కార్యక్రమాలలో పాల్గొన్నారు. మున్నెన్నడూ లేని, కనీవినీ ఎరుగని రీతిలో విద్యార్థులు కానరాక, ప్రభాత ఫేరీలు లేక, బోసిపోయిన రోడ్లలో, ఉత్సాహ రహితంగా, ఈ ఏటి పంద్రాగస్టు వేడుకలు కళా హీనంగా కనిపించాయి.



## అనాధలు, నిరాశ్రయుల మధ్యలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తయినప్పటికీ ఇంకా నేడు ఆకలితో అలమటిస్తున్న అనాధలు,అభాగ్యులు ఎందరో ప్రధాన నగరాల్లోని మెయిన్ రోడ్ల ఫుట్ పాత్ లపై ఉన్నారని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా.వై.సంజీవ్ కుమార్ అన్నారు. కేంద్ర,రాష్ట్ర పాలకులు ఈవిషయం గుర్తించి, ఇప్పటికైన వీరి బాగోగులను చూడాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని ట్యాంక్బండ్ పైన అనాధల మధ్య నిర్వహించారు. వారి చేత జెండా ఆవిష్కరింపచేసి, సామూహిక జాతీయ గీతాలపాన చేశారు. అనంతరం పండ్లు, బిస్కెట్స్, వాటర్ ప్యాకెట్లను పంచిపెట్టారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, మెంబర్స్ సరస్వతీ, కుషికోమాల్, కీర్తి, కె.పావని, అఖిల్ పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘంలో పంద్రాగస్టు వేడుకలు

**కొడిమ్యాల ఆగస్టు 15 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని పద్మశాలి సేవా సంఘం భవనంలో అధ్యక్షులు చేన్న దేవేందర్ ఆధ్వర్యంలో 75 వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలను స్వతంత్ర సమరయోధులకు పూలదండలు వేసి కొబ్బరికాయ కొట్టి అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిఎస్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు పాల్గొని జాతీయ గీతం ఆలపించారు. అనంతరం స్కూలు విద్యార్థినిలకు నోటు పుస్తకాలు పెన్నులు అందజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎందరో మహానుభావుల ప్రాణత్యాగం, కృషి వలన నేడు మనం స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు చేన్న దేవేందర్, కోశాధికారి గాలి పెల్లి రాజు, కార్యదర్శి సామల శేఖర్, ఉపాధ్యక్షులు గుర్రం ధర్మయ్య, ఉప కార్యదర్శి చేన్న దేవయ్య, అంకం జనార్ధన్, వద్లకొండ హనుమండ్లు, రాచర్ల శ్రీనివాస్, ఎల్లం పరమేశ్వర్, మార్గం ఆశాలు, గుండేటి శ్రీనివాస్, అడ్లగట్ల రమేష్, అల్వాల హనుమండ్లు, కొండ లక్ష్మణ్, కొండ దేవయ్య, గాజుల సత్యనారాయణ, బాలె దేవయ్య, యువజన సంఘం అధ్యక్షుడు భోగ రాకేష్, మాజీ అధ్యక్షులు మార్గం చిరంజీవి, కోశాధికారి అంకం మహేందర్, ఉపాధ్యక్షులు కొండ అనిల్ కుమార్, బాలె సురేందర్, సంఘ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అగాపే పాఠశాలలో ఘనంగా 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జనగామ ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** స్థానిక పట్టణంలోని సంజయ్ నగర్ అగాపే గుడ్ షెఫర్డ్ పాఠశాల స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం సంజయ్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో జరిగిన వేడుకలలో పాఠశాల డైరెక్టర్ కె. ఎం జాన్ కరస్పాండెంట్ కె. జయ మణి జాన్ పాల్గొని జెండా ఎగరవేశారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ పేర్ని స్వరూప, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్.ఎస్.వి. డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం...

**జగిత్యాల ఆగష్టు 15 (ప్రజామంటలు):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ లు యాద రామకృష్ణ, నరేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ సిరిసిల్ల శ్రీనివాస్, వేణుగోపాల్ కళాశాల డీన్ మునీందర్ రెడ్డి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వతంత్ర భారత వజ్రోత్స వాలు జరుపుకుంటున్న సందర్భంగా.. ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం రోజున రక్తదాన శిబిరాలు నిర్వహించడం పట్ల అభినందన వ్యక్తం చేస్తూ... స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం ప్రతి ఏటా కొనసాగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. రక్తదానం ఒక మహత్తరమైన కార్యక్రమం అనీ.. దీని ద్వారా ఎందరికో ప్రాణదానం చేసిన వారవుతారన్నారు. రక్తదానం చేయడం పట్ల ఎలాంటి అపోహలు అవసరం లేదనీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## కరెంట్ షాక్ తగిలి మహిళ మృతి

**గొల్లపల్లి ఆగస్టు 15 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం తిరుమలాపురం (పీ.డీ) గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున విషాదం చోటు చేసుకుంది, ఉదయం తనకోడలు బాలింతకు వేడి నీళ్లు కాచే వేళ తాటిపండు సావిత్రి 61 ప్రమాద వశాత్తు వాటర్ హీటర్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారని స్థానికులు తెలిపారు. స్థానికుల ద్వారా సంఘటన వివరాలు తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఏరవేని రమేశ్ చేరుకొని గొల్లపల్లి పోలీసులకు విషయం తెలిపారు. వారు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు అనంతరం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆమెకు ఇద్దరు కొడుకులు పెద్దకొడుకు శ్రీనివాస్ గతంలో విద్యుత్ షాక్ మరణించాడు, రెండో కొడుకు మహేష్ బ్రతుకు దెరువు కోసం గల్ఫ్ దేశంలో ఉన్నాడు. పెళ్లి అయి ముగ్గురు పిల్లలు. ఒక్క అబ్బాయి, ఇద్దరు అమ్మాయిలు. కోడలు సునీత బాలింత. భర్త శివయ్య వికాలంగుడు రెక్కల కష్టం మీద బ్రతుకులు వెల్లడిస్తున్నారు. ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలని కోడలు సునీత చంటిపిల్లలతో బోరున విలపిస్తూ కన్నీరు మున్నీరు అయ్యారు. భర్త శివయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై దత్తాద్రి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉస్మానియా వైద్య కళాశాలలో తిరంగా ర్యాలీ

**సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం ఉస్మానియా మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థులు వంద మీటర్ల త్రివర్ణ పతాకంతో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం తిరంగా ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..75 ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో ఎంతో గర్వించదగ్గ అభివృద్ది జరిగిందని, కరోనా లాంటి విపత్తులను వైద్య రంగం ఎదురొడ్డి, లక్షల మంది ప్రాణాలను కాపాడారని అన్నారు. వందలాది మంది వైద్య విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని భారీ ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ భవానీ, డా. కిరణ్మయి, డా.పద్మావతి, డా.జయ, డా.సుజాత, డా. టకియుద్దీన్, డా. అభిజిత్ సుబేదార్, ఎం.పీ.హెచ్.ఈ.వో వేణుగోపాల్ గౌడ్, ఓఎస్ ప్రతాప్ సింగ్, జగన్, క్రాంతి, రాజేందర్, శ్రీనివాసరెడ్డి, అఖిల్, అధార్, బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, కవి, తత్వవేత్త అయిన శ్రీ అరవిందుల 150 వ జన్మదినోత్సవం 75వ స్వాతంత్ర్య దినోత్స వ ఉత్సవాలు న్యూ క్రియేషన్ పాఠశాలలో మత్రిదర్శన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పాల్గొన్న కల్నల్ భిక్షపతి, ప్రముఖులు శ్రీమాన్ లక్ష్మణాచార్య, న్యూ క్రియేషన్ పాఠశాల ప్రధాన అధ్యాపకురాలు కిరణ్మయి, ప్రముఖ సామాజిక కార్యకర్త ఆజమ్.





భీమదేవరపల్లి లో 75 ఏళ్ల స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకలలో ములుకనూర్ ఏస్ఆర్టీ కాలేజీలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు డా. తిప్పని సుధాకర్. కళాశాల ప్రిన్సిపాల్ ఏదులాపురం మొగిలి



జగిత్యాల ప్రిన్స్ గార్డెన్లో కటికవాడ గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్. పాల్గొన్న కులస్తులు.



జగిత్యాల జిల్లా కేంద్రంలోని భారతీయ నాగరిక విద్యా సమితి విద్యాసంస్థలు ఎస్కె ఎల్ ఎన్ రావు బీఈ డీ కళాశాల, ఎస్ ఎస్ఎస్ఎం డిజి స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్, శ్రీ వాణి సహకార జూనియర్ కళాశాలలో 76వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ ఎం వి నరసింహారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



వైయస్సార్ తెలంగాణ పార్టీ, స్టేషన్ ఘనపూర్ కో ఆర్డినేటర్ సంగాల యిర్మీయా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యిర్మీయా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలుస్వామి కేశవరెడ్డి, తాళ్లపల్లి తిమోతి , సంగాల ప్రేమ్ కుమార్ , రవీందర్ , విన్నూ శ్రీకాంత్, నవీన్ పాల్గొన్నారు.



75 వజ్రోత్సవ స్వాతంత్ర దినోత్సవాన మండల ప్రజా పరిషత్ కార్యాలయము, చొప్పదండి లో పతాక ఆవిష్కరణ చేసిన అధ్యక్షులు చిలుక రవీందర్



సికింద్రాబాద్ లోని భోలక్ పూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన జాతీయ నాయకుల వేషాదారణలు అందరిని ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రిలో ఇండిపెండెన్స్ డే వేడుకలు

పాల్గొన్న డా. కె. రమేశ్ రెడ్డి, డా. రాజారావు, డా. ఎస్. రాజేశ్వర్ రావు

సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు): గాంధీ ఆసుపత్రిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆసుపత్రి మెయిన్ బిల్డింగ్ వద్ద సూపరింటెండెంట్ డా. రాజారావు జాతీయ జెండాను ఎగురవేశారు. మెడికల్ కాలేజీ వద్ద ప్రిన్సిపాల్ డా. కె. రమేశ్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ టీజీజీడీఏ గాంధీ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండిపెండెన్స్ వేడుకల్లో టీజీజీడీఏ ప్రెసిడెంట్ డా. ఎస్.రాజేశ్వర్ రావు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో టీజీజీడీఏ గాంధీ యూనిట్ జనరల్ సెక్రటరీ భూపేందర్ రాథోడ్, ట్రెజరర్ డాక్టర్ రవి, వైస్ ప్రెసిడెంట్ డా. భన్సీలాల్, డా. రత్న తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. పాల్గొన్న వైస్ చెర్మెన్ గోలి శ్రీనివాస్, కమిసనర్ స్వరూపరాణి, మున్సిపల్ కౌన్సిలర్ లు, కో అప్షన్ సభ్యులు, డిఈ రాజేశ్వర్, అధికారులు, కార్యాలయ సిబ్బంది ప్రజలు

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com